




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com










సంపుటి : 19 | సంచిక : 157 వెల : 4 గురువారం 22 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## తుపాకులతో గర్జించిన
# ఛత్తీస్‌ఘడ్

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- అగ్రనేత,పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం
- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన నంబాల
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి





**బీజాపూర్,మే 21:** ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్తులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు

వివరాలు 2లో

## ట్రంప్ ఒత్తిడికి

- పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం
- రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్

# తలొగ్గిన మోడీ



**/హైదరాబాద్,మే21:** మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం

వివరాలు 2లో


## కావాలనే కాళేశ్వరం
# విచారణ జాప్యం

- ఇంకెంతకాలం విచారణ చేయిస్తారు
- నోటీసులు అందాక స్పందిస్తా..వచారణకు హాజరవుతా...
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్పష్టీకరణ



**/హైదరాబాద్,మే21:**కాళేశ్వరం కమి షన్ ఎదుట విచారణను కాలయాపన చేస్తూ.. కేసును నీరు గారుస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇంకెంతకాలం విచారిస్తారని అన్నారు. ఇదంతా కావాలనే చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ఇక తనకు నోటీసులపై స్పందిస్తూ విచారణకు వందశాతం హాజరవుతానని రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే..

వివరాలు 2లో



## రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి


- ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే
- తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్

**/న్యూఢిల్లీ, మే 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక

వివరాలు 2లో

## రెండ్రోజుల పాటు
# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

- ఈదురు గాలులతో కూడా వానలు పడే ఛాన్స్
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ



**విశాఖపట్టణం/హైదరాబాద్,మే 21:** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయు గుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా

వివరాలు 2లో



వివరాలు 2లో

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు
# సునీతకు షాక్

- గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు

## కాంగ్రెస్, బిజెపి
# కుమ్మక్కు రాజకీయాలు

- కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర
- ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
- కెసిఆర్‌కు నోటీసులపై కెటిఆర్ విమర్శలు



**/నల్లగొండ,మే21:** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థ పై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలి కొదిలి తమకు నోటీసులిస్తు న్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన

వివరాలు 2లో

# నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

- సోనియా, రాహుల్ 142 కోట్లు లబ్ధి పొందారు
- ప్రత్యేక కోర్టులో ఇడి సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ,మే21:** నేషనల్ హెరాల్డ్ కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు లబ్ధి పొందారని పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది.

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్ట మొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంఱ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యా న్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

# రాగల మూడ్రోజులు వర్షాలు

## - అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం సూచన

**హైదరాబాద్,మే21:** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తం గా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశ ముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదే శించారు. పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ఇక వాతావరణశాఖ ప్రకారం మరో రెండు రోజులు వర్షాలు పడతా యన్న సీఎం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

# తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర

- బిజెపి, బిఆర్ఎస్, టిడిపి ఏకమయ్యాయి
- ఎంపి మల్లు రవి సంచలన ఆరోపణలు

**/హైదరాబాద్,మే21:** తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు పనిగట్టుకుని ఇదే పనిలో ఉన్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయని బాంబు పేల్చారు. ముగ్గురు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుంద న్నారు. కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్‌కి సంబంధం లేదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా? ఎంతో మంది మాజీ ముఖ్య మంత్రులు జైలుకి వెళ్లారు అని అన్నారు. బిహార్ లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలన్నారు. నోటీసులు అందక పోవడం మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా? విద్యుత్ కమిష న్ విషయంలో కెసిఆర్ తప్పు చేశారు. ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్ కు సహకరించాలని మల్లు రవి సూచించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది.

# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

(మొదటి పేజీ తరువాయి)

ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లెమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

# కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం

(మొదటి పేజీ తరువాయి)

నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. నీ చిట్టా అంతా తమ చేతిలో ఉందన్నారు. నీ దిక్కుమాలిన చిల్లర గాళ్ళతో మాట్లాడిస్తే తాను వెనక్కి పోనంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అయితే ఈ బ్యారేజీలోని పలు పిల్లర్లు 2023లో కుంగాయి. ఈ అంశం నాటి ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాస్త్రంగా మలుచుకుంది. 2024లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఈ బ్యారేజీ నిర్మాణంపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇక ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. నంతరం ఈ అంశంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పీసీ ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ విచారణలో భాగంగా పలువురు ఉన్నతాధికారులతోపాటు సిబ్బందిని సైతం ప్రశ్నించింది. అలాగే పలువురు స్వచ్ఛందంగా ఈ విచారణకు హాజరై.. పలు విషయాలను జస్టిస్ పీసీ ఘోష్‌కు వివరించారు. సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కేబినెట్‌లో మంత్రులుగా వ్యవహ రించిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన కేసీ ఆర్, జూన్ 6వ తేదీన హరీశ్ రావు.. అలాగే జూన్ 9వ తేదీన ఈటల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ కేబినెట్‌లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేసిన సంగతి తెలిసిందే.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతకు షాక్

- గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు



**హైదరాబాద్,మే21:** తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడు తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

# హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగివున్న డిసిఎంను ఢీకొన్న కారు
- ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం



**రంగారెడ్డి,మే21:** హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను గడ్డ పార సహాయంతో పోలీసులు బయటకు తీశారు. మృతులు చంద్రసేనా రెడ్డి, త్రినాథ్ రెడ్డి, వర్షిత్ రెడ్డిగా గుర్తించారు. వీరంతా కుంట్లూరు గ్రామానికి చెందిన వారని పోలీసులు వెల్లడించారు. మరోవైపు మృతుల బంధువులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి

# రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఃరాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఃరాజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

# రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు పడనున్నా యని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను ఆనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలుపడుతాయని తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. అలాగే, శుక్ర, శని, ఆదివారాల్లోనూ హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

కమీషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమీషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం

## ఎంపీ నిధుల నుంచి బైరాన్పల్లి గ్రామ స్మశానవాటికకు 3 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారికి కృతజ్ఞతలు తెలియజేసిన నాయకులు, గ్రామస్తులు.





**హన్మకొండ జిల్లా...**హాసన్పర్తి మండల పరిధిలోని బైరన్‌పల్లి గ్రామ స్మశాన వాటికలో బోర్ లేక స్నానాలు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారని గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగానే వారు వెంటనే సమస్యలపై స్పందించి బోర్ మరియు మోటర్ స్నానం ఘట్టాల కోరకు ఎంపీ శ్రీమతి కడియం కావ్య గారి నిధుల నుండి వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కేఆర్ నాగరాజు గారు 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా నేడు ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారభించారు..ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు జట్టి యుగేందర్, హాసన్పర్తి మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రుద్రరపు అనిల్, యువజన కాంగ్రెస్ గ్రామ అద్యక్షుడు సంగనబోయిన రామకృష్ణ హసన్ పర్తి మండల ఉపాద్యక్షుడు మంద రాజు బైరాన్పల్లి గ్రామ కార్యదర్శి వెంకన్న మరియు గ్రామ పంచాయతీ సిబ్బంధి పాల్గొన్నారు....

## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కాగలరు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి క్యాంప్ కార్యాలయం

**వర్ధన్నపేట** రేపు అనగా 22-05-2025 గురువారం రోజున గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు గారి పర్యటన వివరాలుఉదయం 09:30 గం.లకు 3వ డివిజన్ పరిధిలోని కాలనీ లో సుమారు 1కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేసిన రోడ్లను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు. ..ఉదయం 10:30 గం.లకు 14వ డివిజన్ పరిధిలోని నగర్ సుమారు 50 లక్షల రూపాయలతో నిధులతో చేపట్టే డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో పాల్గొంటార .మధ్యాహ్నం 12:00గం. లకు 55వ డివిజన్ పరిధిలోని నక్షత్ర కాలనీ లో వానకాలం దృష్ట్యా అంతర్గత సమస్యల పర్యవేక్షించి కార్యక్ర మంలో పాల్గొంటారు.కావున పై కార క్రమాల లో ఆయా డివిజన్ల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము..

## కుమారుని పుట్టినరోజు పురస్కరించుకొని అంజన్న స్వాములకు అన్నదానం చేసిన తల్లిదండ్రులు పురుషోత్తం సురేష్ శ్రీలత






**21బిమే న్యూస్ నైన్ పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని న్యూస్ గోదావరిఖని** శ్రీ కోదండ రామాలయంలో ప్రతిరోజు నిత్యం అంజనేయ స్వాములకు అన్నదానంలో భాగంగా ఈరోజు 41 రోజును పురుషోత్తం సురేష్ శ్రీలత హర్షిని తన పుత్రుడు హరిప్రీత్ జన్మదినం సందర్భంగా ఆంజనేయ స్వాములకు 300 మందికి అన్నప్రసాద వితరణ చేశారు వారికి వారి కుటుంబానికి శ్రీ రామచంద్ర స్వామి పరిపూర్ణ అనుగ్రహం ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నారు


## అంతర్గాం పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు



**21మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా న్యూస్** పెద్దపల్లి జిల్లా అంతర్గాం పోలీస్ స్టేషన్ కు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించింది. బుధవారం హైదరాబాద్లో డీజీపీ జితేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న అంతర్గాం పోలీస్ స్టేషన్ %ంష్త్రశీ% (స్టేషన్ హౌస్ ఆఫీసర్) వెంకట్.

## డి కె సి ఎస్ పి ఆర్ జి 1 ఉద్యోగులు

### నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పైడేశ్వర్



**21మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** హెచ్ ఓ డి కి పుష్పగుచంతో స్వాగతం పలికారు, మరియు 1 నుండి బదిలీ అయిన హెచ్ ఓ డి దాసరి శ్రీనివాస్ కి గజమాలతో ఘనంగా సన్మానించి విడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో శ్రీ హరీష్ కుమార్ బండి మల్లేష్ రాజేశ్వర్ రావు రాజేందర్వేణు నరేందర్, ఎలక్ట్రీషియన్రాజశేఖర్, సారంగపాని,సత్యనారాయణ, చంద్రారెడ్డి, మహేందర్, నాగరాజు, హెల్పర్స్, జగన్మోహన్, శ్రీనివాస్, కొమురయ్య, శంకర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెన్కోకాయ్ కరాటేకు ప్రపంచ గుర్తింపు




**హైదరాబాద్, :** హైదరాబాద్‌కు చెందిన కరాటే మాస్టర్ హన్షి శాస్వత్‌కుమార్ కృషి ఫలించింది. మార్షల్ ఆర్ట్స్‌లో డాక్టరేట్ పొందిన 36 ఏండ్ల శాస్వత్‌కుమార్ పలు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నాడు. 10 సెకన్ల వ్యవధిలో 112 బ్యాక్‌ఫిస్ట్ పంచ్‌లు సంధించి ప్రపంచంలోనే ఫాస్టెస్ట్ బ్యాక్‌ఫిస్ట్ పంచర్‌గా రికార్డుల్లోకెక్కాడు. అంతటితో ఆగకుండా గత ఆరేండ్లుగా కరాటేలో వినూత్న ప్రయోగాలకు తోడు తన అద్భుత నైపుణ్యాన్ని జోడిస్తూ భారత్‌లోనే తొలిసారి కరాటేలో కొత్త రకం 'సెన్కోకాయ్ కరాటే'ను ఆవిష్కరించాడు.దీనిపై శాస్వత్‌కుమార్ మాట్లాడుతూ 'సెన్కోకాయ్ కరాటేకు ఇటీవలే జపాన్ మార్షల్ ఆర్ట్స్ నిపుణుల నుంచి గుర్తింపు లభించింది. జపాన్ గ్రాండ్‌మాస్టర్ల సలహాలకు కఠోరమైన ప్రాక్టీస్‌తో కరాటేలో కొత్త శైలిని తీసుకొచ్చాను. షాటోకాన్, క్యోకుశిన్, మార్షల్ ఆర్ట్స్ కాంబినేషన్‌లో సెన్కోకాయ్ కరాటే ఉంటుంది. సమాజంలో పోకిరీల ఆటకట్టించేందుకు అమ్మాయిలకు ఇది సెల్ఫ్ డిఫెన్స్‌గా ఉపయోగపడుతుంది. సెన్కోకాయ్ కరాటేలో పది వర్జినల్ కటా ఫీచర్లు ఉంటాయి' అని వివరించాడు. జపాన్ మార్షల్ ఆర్ట్స్ నుంచి శాస్వత్‌కుమార్ 10వ డాన్ బ్లాక్‌బెల్ట్ అందుకోవడం విశేషం.

# భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ గారు అన్నారు

### రాజీవ్ గాంధీ గారి వర్ధంతి రోజును 'ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాట్టిద్దామన్న ఎమ్మెల్యే నాగరాజు గారు. రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు గారు.





**హన్మకొండ జిల్లా...** నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 34వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు....అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-...నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు ఆ మహానాయకుడికి నివాళు లర్పించారు. రాజీవ్ గాంధీ గారి వర్ధంతి రోజును 'ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాటిస్తున్న మనమంతా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడుతూ, దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ తీసుకుందామని ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు.దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మల్టీ పర్పస్ సిబ్బందికి ప్రతీ సంవత్సరం హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తా.

### బి.ఎల్.అర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హామీ.






**మిర్యాలగూడ 21 మే( న్యూస్ : 9 )**నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లి గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య,తడి,పొడి చెత్త సేకరణ ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీపై మిర్యాలగూడ మండల పంచాయతీ అధికారులు,పంచాయతీ గ్రామ కార్యదర్శులు,మల్టీ పర్పస్ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో మిర్యాలగూడ స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన పలువురు మల్టీ పర్పస్ సిబ్బందిని సన్మానించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు,మల్టీపర్పస్ వర్కర్లు అందరు బాగా కష్టపడి పనిచేస్తున్నారని ఇంకా అత్యుత్తమ సేవలు ప్రజలకు అందించాలని వారిని కోరుతున్నట్లు తెలియజేయడం జరిగింది.ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తను సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి సుందరంగా తీర్చిదిద్దాలని వారికి తెలియజేయడం జరిగింది. దేశంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పల్లెలే దేశానికి పట్టుకొమ్మలుగా నిలుస్తాయని ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం జరిగింది. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో ఈ వర్మి కంపోస్ట్ తయారు చేసి దాన్ని రైతులకు,ఇతరులకు విక్రయించడం వల్ల గ్రామ పంచాయతీకి ఆర్థిక నిధులు సమకూరుతాయని తద్వారా గ్రామ అభివృద్ధికి ఈ నిధులు తోడ్పడతాయని వివరించడం జరిగింది.ఈ ఎరువులను నిరంతరాయంగా తయారు చేయాలని ఈ తయారీ కేవలం మొక్కుబడిగా కాకుండా ప్రతి ఒక్కరూ ఇష్టంతో వర్మి కంపోస్ట్ ను ఉత్పత్తి చేసే బాధ్యతగా ఒక ఉన్నతమైన ఆశయంతో ఉత్పత్తి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.అలాగే మల్టీపర్పస్ వర్కర్ల అందరికీ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం జీతం ఇవ్వనున్నదని ఇక నుండి జీవితాలు సకాలంలో రావడంలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి ఆత్మస్థైర్యం నింపడం జరిగింది.అలాగే గ్రామపంచాయతీల్లో పనిచేసే మల్టీ పర్పస్ సిబ్బంది అందరికీ ఆరోగ్య మరియు జీవిత బీమా ఇన్సూరెన్స్ 470 రూపాయలతో ప్రతీ సంవత్సరం తన సొంత నిధుల ద్వారా బి.ఎల్.ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ చెల్లించడమే కాకుండా ప్రతీ సంవత్సరం రెనివల్ కూడా తన సొంత నిధులతో కొనసాగిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.కానీ మీ సహకారాలు ప్రజల అభ్యున్నతికి,మరియు గ్రామ పరిశుభ్రతతో కూడిన అభివృద్ధికి పాటుపడాలని కోరుతూ మీ అందరికీ నేను అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.ప్రతి గ్రామం పారిశుధ్యంలో ముందుంటే నియోజకవర్గము కూడా అభివృద్ధి తోపాటుగా పారిశుద్ధ్యంలో ముందుంటుందని నాతో పాటుగా మీరు కూడా భాగస్వామ్యులు కావాలని కోరారు.అనంతరం మల్టీ పర్పస్ సిబ్బంది పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించినందుకుగాను ఆయనకు అందరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డి.ఎల్.బి.ఓ, ఎంపీడీవో,గ్రామ పంచాయతీ ఉన్నతాధికారులు,పంచాయతీ కార్యదర్శి సిబ్బంది,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది

# మహిళా ఆరోగ్య వికాస్.

### వీర్లపాలెం గ్రామంలో పవర్ మేక్ ఫౌండేషన్ ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ సజ్జ లక్ష్మి మరియు ఇతర సంస్థల ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం.




**దామరచర్ల 21 మే( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ పంచాయతీలో గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కి సంబంధించిన పవర్ మేక్ కంపెనీ ద్వారా చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ మరియు పవర్ మెక్ ఫౌండేషన్ చైర్మన్ సజ్జా లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచిత వైద్య మెగా శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా అనేకమంది గ్రామ ప్రజలతోపాటుగా పరిసర గ్రామ ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా పేదింటి మహిళలకు అత్యుత్తమైన అనుభవజ్ఞులు గల వైద్యుల ద్వారా అనేక వైద్య సదుపాయలను కల్పించి వారికి ఉచితంగా అవసరమైన ఔషధాలను అందించడం జరిగింది.పవర్ మెక్ ఫౌండేషన్ వారికి మరియు వారి సిబ్బందికి వీర్లపాలెం గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పవర్ మెక్ ఫౌండేషన్ చైర్మన్ సజ్జా లక్ష్మి,పవర్ మెక్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జి.బాబు వారి సిబ్బంది,డాక్టర్ స్పందన, ఇతర వైద్యులు తోపాటుగా ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అద్భుతం.. ఇది దేశ అత్యున్నత న్యాయస్థానం మాట



**హైదరాబాద్, మే 21 :** ప్రపంచంలోనే ప్రతిష్మాత్మకం పాలమూరు: సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు ఆ ప్రాజెక్టుతో తెలంగాణ సాగు ముఖచిత్రం మారింది పాలమూరులో అవినీతి లేదు.. సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ, జస్టిస్ నాగరత్న బెంచ్ స్పష్టీకరణ కాళేశ్వరంతో వేలాది ఎకరాల్లో పంటలు పండుతున్నయ్ విస్తృత ప్రజాప్రయోజనాల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం వాటిపై అర్థంపర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదు 'పాలమూరు'పై సీబీఐ దర్యాప్తునకు సుప్రీం నిరాకరణ నాగం జనార్దన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత 'కాళేశ్వరం కుప్పకూలింది.. ఎకరా కూడా సాగులోకి రాలేదు.. లక్ష కోట్లు వృథా ఇందులో పెద్ద స్కాం జరిగింది.. విచారణ కమిషన్ నిగ్గు తేలుస్తుంది' అంటూ ఎన్నికలకు ముందు నుంచీ నిన్నటి దాకా చిల్లర కూతలు కూస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యులకు, కమిషన్లు, విచారణ అంటూ హడావుడి చేస్తున్న రేవంత్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు సాక్షిగా చెంపపెట్టులాంటి జవాబు లభించింది. ప్రాంత ప్రయోజనాలను, ప్రాజెక్టులను రాజకీయం చేస్తున్న దుర్నీతి ఎంత మాత్రం తగదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రాజెక్టులు ప్రజా ప్రయోజనాల కోసం చేపడతారని, తెలంగాణలో అలా చేపట్టిన ప్రాజెక్టులతో ఎంతో అభివృద్ధి సాధ్యమైందని సుప్రీంకోర్టు ప్రశంసించింది.ఇలా కేసులు వేయడం సరికాదు ఏదో ఒక సాకు చూపుతూ ఇలా పిటిషన్లు దాఖలు చేయడం సరికాదు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు కొన్ని ప్రాజెక్టులు చేపడుతాయి. అందులోభాగంగానే తెలంగాణలో కొన్ని ప్రాజెక్టులు నిర్మించారు. తెలంగాణలో ప్రపంచంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన కాళేశ్వరం నిర్మించారు. దీనివల్ల కొన్ని వేల ఎకరాల్లో సాగు జరుగుతున్నది. తెలంగాణ వరి ధాన్యం సాగు లో ఎంతో పురోభివృద్ధి సాధించింది.జస్టిస్ సతీశ్ చంద్రశర్మ వీటిని విచారించాల్సిన పనిలేదు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగిందనేందుకు ఎలాంటి ఆధారాల్లేవు. అలాంటి పిటిషన్లను విచారించే అవసరం కూడా లేదు. ఇందులో హైకోర్టు అన్ని విషయాలను పరిశీలించే తీర్పు ఇచ్చింది. మళ్లీ అందులో జోక్యం చేసుకునే అవసరం లేదు. ఈ అంశంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన నివేదిక కూడా చాలా విషయాలపై స్పష్టతనిచ్చింది.జస్టిస్ నాగరత్న కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టి నిర్మించిన రెండు భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులపై కొన్నాళ్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి.. కమిషన్ల పేరిట హడావుడి చేస్తున్న వారికి దేశ సర్వోన్నత న్యాయస్థానం దిమ్మతిరిగేలా జవాబిచ్చింది. విస్తృత ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వాలు ప్రాజెక్టులను చేపడుతాయని, వాటిపై అర్ధంపర్థం లేని ఆరోపణలు సరికాదంటూ పరోక్షంగా మొట్టికాయలు వేసింది. తెలంగాణ సాగు చిత్రాన్ని ఎలా మార్చిందో వివరిస్తూ కాళేశ్వరానికి కితాబిచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ద్విసభ్య ధర్మాసనం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో కాళేశ్వరం వంటి ప్రాజెక్టు నిర్మించారని, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగా వేలాది ఎకరాల్లో వరిసాగు జరుగుతున్నదని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'ఏదో ఒక సాకు చూపుతూ ఉద్దేశ పూర్వకంగా పిటిషన్లు దాఖలు చేయడం సరికాదు. విస్తృత ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వాలు కొన్ని ప్రాజెక్టులు చేపడుతాయి. అందులో భాగంగానే తెలంగాణలో కొన్ని ప్రాజెక్టులు నిర్మించారు. దీనివల్ల వేల ఎకరాల్లో సాగు జరుగుతున్నది. తెలంగాణ వరిధాన్యం సాగులో ఎంతో పురోభివృద్ధిని సాధించింది' అని జస్టిస్ శర్మ పేర్కొన్నారు.పాలమూరుపై సీబీఐ దర్యాప్తు అవసరం లేదు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన మరో భారీ నీటిపారుదల పథకం.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులపై సీబీఐ దర్యాప్తు అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. అవినీతి జరిగినట్టు ఎక్కడా ఆధారాల్లేవంటూ రాష్ట్ర హైకోర్టు గతంలో వెలువరించిన తీర్పును పునరుద్ఘాటించింది. ప్రజాప్రయోజనాల వ్యాజ్యాల పేరిట అర్థరహిత ఆరోపణలతో దాఖలయ్యే పిటిషన్లను విచారించలేమని స్పష్టంచేసింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలు జరిగాయని, సీబీఐతో దర్యాప్తు చేయించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, విచారణ అనంతరం హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఐదేండ్లుగా విచారణ కొనసాగుతున్నది. బుధవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం హైకోర్టు తీర్పుపై జోక్యానికి నిరాకరించింది. నాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.అంతకుముందు ధర్మాసనం ఎదుట పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ వాదనలు వినిపించారు. ప్రాజెక్టుపై పిటిషన్‌దారు చేస్తున్న ఆరోపణలను వివరించే ప్రయత్నం చేశారు. ప్రాజెక్టు పనులను నిర్వహించిన మేఘా కంపెనీ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ మాట్లాడుతూ ఆ ఆరోపణలను తోసిపుచ్చారు. ఇప్పటికే పాలమూరు-రంగారెడ్డిపై దాఖలైన నాలుగు పిటిషన్లను తెలంగాణ హైకోర్టు విచారించిందని, సుదీర్ఘ వాదనల తర్వాత అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి న్యాయస్థానం వాటిని కొట్టివేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఎటువంటి అవకతవకలు జరగలేదని సీఈసీ నివేదికలోనూ తేలిందని గుర్తుచేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ద్విసభ్య ధర్మాసనం నాగం జనార్దన్‌రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తున్నట్టు తీర్పునిచ్చింది. అందులో జోక్యం చేసుకోవడానికి ఏమీలేదు. దీనిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించలేం' అని జస్టిస్ నాగరత్న స్పష్టంచేశారు. ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ ప్రజాప్రయోజన వ్యాజ్యాల పేరిట ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా వేలాది ఎకరాల్లో వరిసాగు జరుగుతున్నదని, సాగులో రాష్ట్రం ఎంతో పురోభివృద్ధిని సాధించిన విషయాన్ని గుర్తించాలని వ్యాఖ్యానించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అన్నదానం మహాదానం ఎమ్మార్వో గిరిబాబు

**అన్నదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు మాలధారణ స్వాములు**




**ములుగు వెంకటాపూర్,మే21:**వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోని శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం మండల ఎమ్మార్వో హనుమాన్ మాలధారణ స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హనుమాన్ మాలధారణ స్వాముల ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదాలను తాసిల్దార్ గిరిబాబు తీసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మహా అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్న వితరణ ను తాసిల్దార్ గిరిబాబు,గ్రామ పెద్దలు మందల వెంకటరమణ రెడ్డి లు ప్రారంభించడం జరిగింది.అందరి తో కలిసి భిక్ష చేయడం జరిగింది... ఈ సందర్భంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ అన్నదానం అన్ని దానలో మహాదానం అని తెలిపారు. మహా అన్నదానంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలియజేశారు.అన్నదానం కార్యక్రమం కు సహకరించిన ములుగు జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు, అలాగే సహకరించిన ఇతర దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు మాలధారణ స్వాములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు నాగుల రవి, రామగిరి శ్రీనివాసు, పెంద్రెడ్డి సంజీవరెడ్డి, గట్టు ప్రశాంత్,బోజ్జం సత్యపాల్ రెడ్డి,బండి దేవేందర్,పర్ష సురేష్, చిమ్మనపల్లి రమేష్, అజ్మీర్ రమేష్, ఆలేటి సతీష్, గంప వెంకటేష్, కాంతారావు సమ్మిరెడ్డి బాల స్వాములు, కన్నె స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## కోటంచ ఆలయ గర్భ గుడి మహా మండప నిర్మాణ భూమి పూజ..



**రేగొండ,మే 21:** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవతో ఆలయ నిర్మాణ పనుల అభివృద్ధి కోసం రూ 15 కోట్ల పైననే నిధులను మంజూరు చేసిన విషయం విధితమే.ఆలయంలో పునరుద్ధరణ నిర్మాణ పనులలో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానములో ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ స్వామివారి ఆలయం(గర్భ గుడి), మహా మండపం నిర్మాణమునకు భూ పూజ వేద పండితుల మంత్రోచ్చాల తో ముగ్గు పోయడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవాదాయ, ధర్మదాయ శాఖ స్థపతి శ్రీ వళ్ళీనాయక్, దేవాదాయ శాఖ ఎస్ఈ దుర్గాప్రసాద్, డి ఈ రమేష్, ఆలయ చైర్మన్ ములకనూరి బిక్షపతి, ఎమ్మెస్సార్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, గ్రామపెద్దలు కొలుగూరి సంపత్ రావు, సాంబారి కమలాకర్ రావు, ఆలయ అర్చకులు,సిబ్బంది గోరంట్ల శ్రావణ్, సొన్నాయిల సుధాకర్, నాగుల సుదర్శన్,బోసు రవి, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో ఉపాధి హామీ కూలీలకు దొరికిన బౌద్ధ విగ్రహం



**ఖమ్మం జిల్లా : నాగులవంచ, మే21** తెలంగాణలో చాలా ప్రాంతాల్లో బౌద్ధ సంస్కృతి ఉన్నదంటానికి సాక్షమే నాగులవంచలో ఉపాధి హామీ కూలీల తవ్వకాల్లో బయల్పడిన బౌద్ధ విగ్రహమే ఇందుకు నిదర్శనం. నాగుల వంశ వారసుల ప్రాంతమైన నాగులవంచ లో బౌద్ధుని విగ్రహం లభించిన రామసముద్రం చెరువు సమీప ప్రాంతమున ప్రముఖ బౌద్ధ గురువు సద్దారక్కిత బంతేజి ఖమ్మం జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులైన షేక్ అసఫ్ అలీ, పగిడికత్తుల ఈదయ్య, పత్తిపాటి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకటేశ్వరరావు, విగ్రహం లభించిన ప్రదేశం యొక్క యజమాని అయిన కోలేటి నాగేశ్వరరావు ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ప్రాంతాన్ని ఈ ప్రాంత చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారిని కోరడం జరిగింది. ఈ ప్రాంతాన్ని తగిన పర్యాటక ప్రాంతంగా రూపొందించడంలో తనవంతు కృషిచేస్తానని స్థల యజమాని నాగేశ్వరావు తెలియజేసారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఇలాంటి ఎన్నో బౌద్ధ ప్రదేశాలను వెలికితీయాలని ప్రజలు విన్నవించుకున్నారు.

## దేశంలోనే తెలంగాణ పోలీస్ ఉత్తమ ప్రదర్శన: డిజిపి జితేందర్






**హైదరాబాద్ :** :ఇండియా జస్టిస్ రిపోర్ట్ 20 25 లో నివేదిక ప్రకారం తెలంగాణ పోలీసు లు ఉత్తమ ప్రదర్శన కనపరచి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్నారని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ పేర్కొన్నారు. బుధవారం డి జి పి కార్యాలయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 52 మంది పోలీసులకు నగదు బహుమతితో పాటు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సెల్ ఫోన్ రికవరీ లో ఎంతో ముందున్నామని ఆయన పేర్కొన్నారు . గరిష్ట సమయం లో ఎక్కువ కేసులు పరిష్కరించిన ఘనత తెలంగాణ పోలీస్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధత కలిగి రెట్టింపైన ఉత్సాహంతో విధులు నిర్వహించడం వలన ఇలాంటి మంచి పేరు ప్రఖ్యాతలు తెలంగాణ పోలీస్ కు వచ్చాయని ఆయన కొనియాడారు. ఆస్తి నేరాలు, సైబర్ క్రైమ్, ఫోక్సో కేసులు వంటి వాటిని 60 రోజుల్లో జాతీయ లోకాదాలత్ లో పరిష్కరించిన ఘనత తెలంగాణ పోలీస్ దన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి, అదనపు డిజిపిలు మహేష్ ఎం. భగవత్, అనిల్ కుమార్, ఐపీఎస్ షికా గోయల్, ఐజిపిలు ఎం. రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు, శ్రీనివాస్, సిఐడి డిఐజి నారాయణ నాయక్, సిఐడి ఎస్పీ శ్రీనివాస్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**ప్రణాళిక బద్ధంగా వరదల బారి నుండి ప్రజలను రక్షించాలి.**
**పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి.**
**అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి.**
**శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి వారిని పునరావస కేంద్రాల తరలించాలి.**
**గ్రామపంచాయతీ వాహనాలు సిద్ధం చేసుకోవాలి.**
**వర్షాకాలంలో అటవీ ప్రాంతాలలోని అనుమతి లేని జలపాతాలకు పర్యాటకు వెళ్తే కేసులు నమోదు.**
**వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో ముందస్తు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**




**ములుగు ప్రతినిధి మే 21 :**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారుబుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాలు,వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీ ఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లాలో ఎక్కువ వాగులు,గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు.గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు.గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాక్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు.గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారురహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని,పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని ఆన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, ఆత్యవసవర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు.గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు.వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్రాగు నీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్లూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పశు సంవర్ధక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను,మత్య కారులను ప్రతి గ్రామాల లో అందుబాటులో ఉంచాలని అన్నారు.వరదలు సంభవించిన పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని,వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు , గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిధిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు , ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని,చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాల లో, రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కరణలో పస్ర పోలీస్ సేవలు ఉత్తమం

**ఉత్తమ ఎస్ఐగా ఎన్నికైన పస్ర ఎస్సైని అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్**



**ములుగు ప్రతినిధి మే 21:**తమ వద్దకు వచ్చే ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, అత్యుత్తమ సేవలందిస్తు ప్రజల అభిమానాన్ని చురగొన్న పస్ర ఎస్సై కమలాకర్ ను ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే ముందంజలో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ ప్రజల మందనలు పొందిన ఎస్ హెచ్ ఓ ల కొరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ సేవలపై క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయ సేకరణ( ఫీడ్ బ్యాక్ ఆఫ్ పబ్లిక్ ఆన్ పోలీసు స్టేషన్). చేయగా రాష్ట్రంలోనే టాప్ 10 పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లలో ములుగు జిల్లా నుండి పస్ర ఎస్సై కమలాకర్ ఒకరిగా నిలవడం నిజంగా అభినందనీయం అని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలతో మమేకమౌతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న పస్ర ఎస్సై కమలాకర్ తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది అని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలు కాపాడడంతో పాటు ఎల్లవేళలా ప్రజలతో మమేకమౌతు ప్రజల మన్ననలు పొందడంలో ములుగు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తూనే ఉంటారని తెలియజేసారు

## ఘనంగా రాజీవ్ గాంధీ 34 వ, వర్ధంతి.



**ఖమ్మం జిల్లా : నేలకొండపల్లి, మే21/**ఈరోజు నేలకొండపల్లి సెంటర్లో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధీ పదం కన్వీనర్ శ్రీ రెడ్డి మల్ల బాబు రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ వెన్నుపూసల సీతారాములు బాబు రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ గారుమామిడి వెంకన్న వంగవీటి నాగేశ్వరావు దోసపాటి శేఖర్ జగ్రిపోతుల సత్యనారాయణ కుక్కల హనుమంతరావు మైస.శంకర్ సుభాన్ జంగం లక్ష్మీనారాయణ బీసీ సెల్ అధ్యక్షుడు గుడు బోయిన వెంకటేశ్వర్లు మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాజామీయా INTUC నేలకొండపల్లి మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్ రావు INTUC పట్టణ కార్యదర్శి కొండ ఉపేందర్ కుక్కల నరేష్ కైలాసపువెంకటేశ్వర్లు నవత బ్రహ్మం చిట్టెం శెట్టి వెంకటేశ్వర్లుసామర్ల కోటేశ్వరరావు చింతల లక్ష్మీనారాయణ కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి బాబు రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పునాదులు వేసిన మాజీ భారత ప్రధాని శ్రీ స్వర్గీయ రాజీవ్ గాంధీ అదే విధంగా ఐటీ రంగాన్ని ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని చెప్పడం జరిగింది.

## సిపిఐ మహాసభల సందర్భంగా జీపు జాత

**సిపిఐ మండల కార్యదర్శి నకిర్త ఓదెలు**



**కమలాపూర్ : మే 21**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రోజున విలేకర్ల సమావేశాల్లో మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి బ్రిటిష్ వలస పాలకుల వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి స్వతంత్రం సాధించడంలో మరుపు లేని త్యాగాలు చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని మన జిల్లాలో పేదల హక్కుల సాధనకై అనేక త్యాగాలు చేసింది కామ్రేడ్ పాడి మల్లారెడ్డి మొదలుకొని అనేకమంది జిల్లాలో చేసిన వారిలో ఉన్నారు మన ప్రాంతంలో భూసంస్కరణలు అమలు చేయాలని పేదలకు వేలాది ఎకరాల భూమి పంపిణీ చేసి వ్యవసాయ కూలీలుగా కూలి రేట్లు పెంచాలని రైతు సంక్షేమం కోసం తాగునీటి కోసం ఉచిత విద్యుత్ సరఫరా కోసం గిట్టుబాటు ధరల కోసం రైతులకు అండగా నిలిచింది ఇంతటి ఘన చరిత్ర ఉన్న సిపిఐ తన 100 సంవత్సరాలు ఆపేభవ చారిత్రక సందర్భంగా అనుమకొండ జిల్లా రెండో మహాసభలు జరుగుతున్నాయి జిల్లాలోని 13 మండల కేంద్రంలో ప్రతినిత్యం వహిస్తున్న వచ్చే ప్రతినిధులతో రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభను జయప్రదం చేయాలని ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలో సిపిఐ హనుమకొండ జిల్లా జీప్ జాత కళాకారులు కళాకృత్యాలను ప్రదర్శించడం జరిగింది బస్టాండ్ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ సిపిఐ మండ ల సహాయ కార్యదర్శి గోలే మహేందర్ కొట్టపాక రవీందర్ రవన్న కళాకారులు పాల్గొన్నారు...

## వెన్ను విరిగిన 'గన్ను'.. మావోయిస్టు కథ ముగిసినట్టే




**ఛత్తీగఢ్:**గన్నుతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని.. సామాన్యులకు మేలు జరుగుతుందని నమ్మి.. ఉద్యమ బాట పట్టిన మావోయిస్టుల కథ దాదాపు పరిసమాప్తమైంది. మావో యిస్టులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' దూకుడుకు మావోయిస్టు అగ్రనాయకులు ఒక్కొక్కరుగా కాదు.. పదుల సంఖ్యలోనే తుపాకీ తూటాలకు బలైపోతున్నారు. తాజాగా ఛత్తీగఢ్‌లోని మాఢ్ అటవీ ప్రాంతంలో నిర్వహించిన సీఆర్ పీఎఫ్ దళాల ఎదురు కాల్పుల్లో దాదాపు 27 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు.వీరిలో మావోయిస్టు ఉద్యమాన్ని ముందుండి నడిపి.. దాదాపు నాలుగు దశాబ్దాలుగా కర్త,కర్మ,క్రియ అనదగిన రీతిలో మావోయిస్టులకు సారథ్యం వహించిన నంబాల కేశవరావు కూడా ఉండడంతో ఇక,మావోయిస్టులకు ఉనికి లేకుండా పోయిందని ఉద్యమకారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో(మావోయిస్టులకు శత్రు దుర్భేద్యంగా ఉన్న ప్రాంతం ) చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో కూడా.. దాదాపు 45 మందికిపైగా మావోయిస్టులు చనిపోయారు.తాజా పరిణామంతో గన్నుకు వెన్ను విరిగిపోయిందని పలువురు ఉద్యమకారులు వ్యాఖ్యానిస్తున్నారు. ''ఇప్పటి వరకు ఎలా ఉన్నా.. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఇక, మావోయిస్టుల చరిత్ర.. అంతమైనట్టే'' అని హైదరాబాద్‌కు చెందిన ఓ మావోయిస్టు మాజీ ఉద్యమ కారుడు వ్యాఖ్యానించారు. అయితే.. మరోవైపు తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని చెబుతున్నా.. కేంద్రం పట్టించుకోకుండా.. ఎదురు కాల్పులు జరపడం పట్ల కూడా విమర్శలు వస్తున్నాయి.అయితే.. లొంగిపోవడం తప్ప.. వారితో చర్చలకు సమయం లేదని కేంద్రం స్పష్టం చేస్తోంది. లొంగిపోయే అవకాశం ఉన్నా.. మావోయిస్టులు భీష్మించుకున్నారని.. అధికారులు చెబుతున్నారు. ఏదేమైనా.. ప్రస్తుతం జరుగుతున్న 'ఆపరేషన్ కగార్' మావోయిస్టులను తుదముట్టించేస్తోందనడంలో ఎలాంటి లేదు.

## బోరుగడ్డకు బెయిలు ఆ వెంటనే జైలు ఇప్పట్లో వదిలేలా లేరు




**గుంటూరు :**వైసీపీ అధికారంలో ఉండగా, బూతులతో చెలరేగిపోయిన ఆ పార్టీ సానుభూతిపరుడు, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ పరిస్థితి దయనీయంగా మారింది. ఆయనపై నమోదైన కేసులలో వరుసగా బెయిల్ వస్తున్నా, అతడు జైలు నుంచి బయటకు రాకుండా కొత్త కేసులతో మళ్లీ జైలుకు పంపుతున్నారు. దీంతో దాదాపు ఆరు నెలలుగా బోరుగడ్డ జైలులోనే ఉండాల్సివస్తోంది. ఈ నెల 19 సోమవారం నాటికి ఆయనపై నమోదైన సోషల్ మీడియా కేసులు అన్నింటికీ బెయిల్ లభించి జైలు నుంచి విడుదలకు లైన్ క్లియర్ అయినా, గుంటూరు జిల్లాలో ఓ కేసు వెలుగుచూడటంతో మళ్లీ అరెస్టు అయ్యాడు. దీంతో కోర్టు మరో 14 రోజులు రిమాండ్ విధించింది.గత ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతలే టార్గెట్ గా బోరుగడ్డ అనిల్ చెలరేగిపోయాడు. సోషల్ మీడియా వేదికగా తీవ్ర దుర్భాషలు ఆడిన ఆయన వీడియోలు వైరల్ అయ్యాయి. వైసీపీతో బోరుగడ్డకు నేరుగా ఎలాంటి సంబంధం లేకపోయినా, తాను మాజీ సీఎం జగన్ కు వీరాభిమానిగా బోరుగడ్డ చెప్పుకుంటూ హల్‌చల్ సృష్టించేవాడు. అంతేకాకుండా వైసీపీ ముఖ్య నేతలతో అనుబంధం ఏర్పరుచుకోవడం, వారి డైరెక్షన్ లోనే అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, వంగలపూడి అనితపై తీవ్ర పదజాలంతో దూషణలకు దిగాడని కేసులు నమోదయ్యాయి.వైసీపీ అధికారంలో ఉండగా, బోరుగడ్డను ఎవరూ టచ్ చేయలేకపోయారు. వైసీపీ పెద్దల పరోక్ష సహకారంతో తనకు తిరుగులేదన్నట్లు ప్రవర్తించిన బోరుగడ్డకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి ప్రతికూలంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై దూషణలకు దిగడంతో తొలుత గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత బోరుగడ్డపై వరుస కేసులు నమోదవ్వడంతో సుమారు ఆరు నెలలుగా రాజమండ్రి సెంట్రల్ జైలులోనే గడుపాల్సివస్తోంది. మధ్యలో ఒకసారి మధ్యాంతర బెయిలు వచ్చినా, నకిలీ సర్టిఫికెట్లు సృష్టించాడనే ఆరోపణతో కొత్త కేసులు నమోదయ్యాయి. ఇక తాజాగా ఆ కేసులోనూ బెయిలు రావడంతో సోమవారం బోరుగడ్డ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని అనుకున్నారు.

## వైసీపీ నుంచి జారుతున్న మరో ఎంపీ



**అమరావతి:**వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సిని మా చూపిస్తామని వైసీపీ అధినా యకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది.ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారుఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు.మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాథరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు.మరి వీరిలో ఎవరు అన్నదే చర్చగా ఉంది. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు.అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాథరెడ్డి.ఈ ఇద్దరి పదవీ కాలం 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం..



**కేరళ :**నైరుతి రుతుపవనాల రాక ఊపందుకుంది. ఇవి కేరళ వైపు అతివేగంగా దూసుకొస్తున్నాయి. ఈ కారణంగా ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు ఈ నెల 23 లేదా 24న కేరళను తాకనున్నాయి. ప్రస్తుతం దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవ ులు, లక్షద్వీపుల దగ్గర నైరుతీ రుతుపవనాలు ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.నైరుతి రుతుపవనాల కారణంగా ఏపీలో అతి భారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. రుతుపవనాలు ఈ నెల 23 లేదా 24న కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఈ నెల 26 నాటికి రాయలసీమ మీదుగా రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.సాధారణంగా జూన్ 1 తర్వాత నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయి. కానీ ఈ ఏడాది అంతకంటే ముందే కేరళకు రుతుపవనాలు రానున్నాయని అధికారులు తెలిపారు. గతేడాది కూడా ఇదే సమయంలో రుతుపవనాలు కేరళ, ఈశాన్య రాష్ట్రాలను తాకినట్లు వెల్లడించారు. ఇలా ఒకేసారి రుతుపవనాలు కేరళ తీరం, ఈశాన్య ప్రాంతాలను తాకడం చాలా అరుదని.. ఈ ఏడాది అలా జరగబోతోందని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. 2017లోనూ ఇలాంటి సందర్భమే ఎదురైందని పేర్కొన్నారు.

## చంద్రబాబును అరెస్టు చేసిన ఐపీఎస్ కు అదనపు వేతనం



**అమరావతి:**కూటమి సర్కారు తీసుకున్న ఓ నిర్ణయంపై టీడీపీ కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ సర్కారులో అడ్డగోలుగా పనిచేశారని ఆరోపణలు ఎదుర్కొని ప్రస్తుతం ఏ పోస్టింగు లేకుండా ఖాళీగా ఉన్న ఓ ఐపీఎస్ అధికారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఆ ఐపీఎస్ చేసిన పనులు అన్నింటిలోనూ అప్పటి ప్రతిపక్ష నేత, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు ప్రధానమైనది. సహజంగా ఇలా అరెస్టు చేసిన వారిని ఎవరైనా అధికారంలో ఉండగా, ఏదో రకంగా వేధిస్తారు. కానీ, కూటమి సర్కారు మాత్రం చంద్రబాబు అరెస్టుతో ఆ ఐపీఎస్ చేసిన అదనపు పనికి అదనపు వేతనం ఇచ్చింది. వినడానికి విడ్డూరంగా అనిపించిన నిబంధనల ప్రకారం చెల్లించక తప్పలేదని అంటున్నారు.అవును ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి అదనపు వేతనం చెల్లిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ప్రధానంగా కూటమి పార్టీల కార్యకర్తలు సర్కారు నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఎలా చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే నిబంధనలు అన్నీ రఘురామిరెడ్డికి అనుకూలంగా ఉండటంతో అదనపు వేతనం చెల్లించక తప్పలేదని అంటున్నారు. అధికారిక నిబంధనల ప్రకారం 'ఫుల్ అడిషనల్ చార్జి' కింద పనిచేసే అధికారులకు అదనపు వేతనం ఇవ్వాలనేది రూల్ అట. అందుకే చంద్రబాబు ప్రభుత్వం కూడా గతంలో రఘురామిరెడ్డి పనిచేసిన అదనపు పనికి వేతనం చెల్లించాల్సి వచ్చిందని అంటున్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఐపీఎస్ అధికారి కొల్లికి అనేక బాధ్యతలు అప్పగించారు. డీఐజీ హోదాలో పనిచేస్తున్న ఆయనకు రాజధాని అమరావతి భూముల్లో అక్రమాలు జరిగాయనే అంశంపై వేసిన సిట్ కు అధిపతిగా నియమించారు. వాస్తవానికి ఆయన విజిలెన్స్ శాఖలో పనిచేస్తుండగా, చంద్రబాబు, టీడీపీ నేతల టార్గెట్ గా నమోదు చేసిన కేసుల విచారణ బాధ్యతలను కొల్లికే అప్పగించేవారు. రాజధాని భూములతోపాటు సీఐడీ, ఏసీబీ కేసులను కూడా అదనంగా ఐపీఎస్ కొల్లికే అప్పగించేవారు. ఈ విధంగా చంద్రబాబుపై నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసు బాధ్యత కొల్లికే ఇచ్చారు. దీంతో అప్పటి ప్రభుత్వ పెద్దల సూచనలతో నంద్యాలలో అర్ధరాత్రి చంద్రబాబును అరెస్టు చేశారంటున్నారు.డీఐజీ హోదాలో పనిచేస్తున్న కొల్లి గత ప్రభుత్వంలో అడ్డగోలుగా పనిచేశారని టీడీపీ నేతలు ఇప్పటికీ ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయనను పక్కన పెట్టారు. అయినప్పటికీ ఆయన గత ప్రభుత్వంలో చేసిన అదనపు పనికి ఇప్పుడు వేతనం చెల్లించాల్సిరావడం చర్చకు దారితీసింది. వాస్తవానికి జగన్ ప్రభుత్వం అధికారంలో ఉండగానే ఐపీఎస్ కొల్లి తన అదనపు పనికి వేతనం చెల్లించాలని దరఖాస్తు సమర్పించారు. అయితే అప్పట్లో ఎన్నికలు జరుగుతుండటం వల్ల ఆయన దరఖాస్తు పరిశీలన దశలోనే నిలిచిపోయింది. ఇక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాదికి ఐపీఎస్ అధికారి కొల్లి దరఖాస్తును పరిష్కరించాల్సి వచ్చిందని అంటున్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం కనుక ఐపీఎస్ అధికారి కొల్లి పెట్టుకున్న దరఖాస్తును పరిష్కరించి అదనపు వేతనం చెల్లించిందని, అదే చంద్రబాబు స్థానంలో వేరెవరైనా ఉంటే ఇలా చెల్లించేవారా? అని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

## వైసీపీ వస్తే ఆమెకే హోంమంత్రి పదవి



**గుంటూరు:**వైసీపీ తిరిగి అధికారంలోకి ఎప్పుడు వస్తుందో కానీ, ఆ పార్టీ నేతలు ఇప్పటి నుంచే పదవులను పంచుకుంటున్నారు. కళ్లు మూసుకుంటే నాలుగేళ్లు పూర్తవుతాయని, మనం మళ్లీ అధికారంలోకి వస్తామని మాజీ ముఖ్యమంత్రి జగన్ పదేపదే చెబుతుండటంతో వైసీపీ నేతలకు ఆశ పుడుతుందా? అనే అనుమానులు వ్యక్తమవుతున్నాయి. దీంతో పార్టీ అధికారంలోకి వస్తే హోంమంత్రి అంటూ మాజీ ఎంపీ నందిగాం సురేశ్ భార్య బేబీలత ప్రచారం చేసుకుంటున్నారు. తనను అంతా భావి హోంమంత్రి అంటూ పిలుస్తున్నారని ఆమె ఓ అడియో సంభాషణలో బయటపెట్టారు. ఆ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో తీవ్ర చర్చ జరుగుతోంది.

బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ ఇటీవల అరెస్టు అయిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనను ఓ హత్య కేసులో అరెస్టు చేశారు. ఆ తర్వాత సుమారు మూడు నెలల పాటు ఆయనను గుంటూరు జైలులోనే పెట్టారు. ఎట్టకేలకు విడుదలైన రెండు నెలలకే తిరిగి మరో కేసులో అరెస్టు అయ్యారు. సురేశ్ అరెస్టు, జైలు, బెయిలు వంటి సమయాల్లో ఆయన తరఫున యాక్టివ్ గా పనిచేశారు సురేశ్ భార్య బేబీలత. సురేశ్ ఎంపీగా ఉండగా, ఎప్పుడూ బయటకు రాని ఆమె ఇప్పుడు ఆయన కోసం న్యాయపోరాటం చేయడమే కాకుండా, పోలీసులను ఎదుర్కోవడంలో ధైర్యంగా వ్యవహరిస్తుం డటం సోషల్ మీడియాను ఆకర్షిస్తోంది.


ఈ నేపథ్యంలో ఆమె వీడియోలు రెండు రోజులుగా వైరల్ అవుతుండగా, వైసీపీ అధికారంలోకి వస్తే ఆమెకే హోంమంత్రి పదవి అంటూ ఓ న్యాయవాది చెప్పిన ఆడియో తాజాగా వైరల్ అవుతోంది. మాజీ ఎంపీ సురేశ్ తరఫున ఆయన కేసులను వాదిస్తున్న ఓ మహిళా న్యాయవాది ఇటీవల ఆయన భార్య బేబీలతకు ఫోన్ చేశారట.. ఈ సందర్భంగా వారి మాటల మధ్యలో ఈ సారి సురేశ్ బదులుగా బేబీలతకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బేబీలత రాష్ట్ర హోంమంత్రి అవుతారంటూ ఆ మహిళా న్యాయవాదితో మిగిలిన న్యాయవాదులు చెప్పినట్లు ఆ అడియోలో ఉంది. ఇదే సమయంలో తాను సురేశ్ తో ములాఖత్ అయ్యేందుకు జైలుకు వెళ్లగా అక్కడ గతంలో తనతో దురుసుగా వ్యవహరించిన ఓ సీఐ కూడా ఇదే విషయాన్ని తనతో చెప్పారని బేబీలత కూడా తన మనసులో ఉన్న మాటలను బయటపెట్టారు. మేడం.. మీరు కాబోయే హోంమంత్రి.. మిమ్మల్ని గుర్తుపెట్టుకోండి అంటూ ఆ సీఐ తనతో చెప్పినట్లు బేబీలత ఆ అడియోలో పేర్కొన్నారు.అయితే ఈ అడియోపై బేబీలత కానీ, వైసీపీ నేతలు కానీ ఎవరూ స్పందించలేదు. అయితే ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉండగానే వైసీపీ నేతలు అధికారంలోకి వచ్చేస్తున్నట్లు కలలు కనడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ అధికారంలో ఉండగా రెండు సార్లు మహిళలు, అందునా ఎస్సీ సామాజికవర్గానికే హోంమంత్రి పదవి కేటాయించారు. భవిష్యత్తులోనూ అదే ఆనవాయితీ కొనసాగుతుందని, తాను ఎమ్మెల్యే అవ్వడమే కాకుండా హోంమంత్రి పదవి తనదేనంటూ బేబీలత చెప్పుకోవడం గమనార్హం. దీనిపై వైసీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుంది మారింది.

## ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన డ్రోన్లు ఏ దేశాల వద్ద ఉన్నాయో తెలుసా




**అమెరికా:**ప్రపంచవ్యాప్తంగా డ్రోన్ టెక్నాలజీ అనూహ్యంగా దూసుకుపోతుంది. ఆధునిక యుద్ధాల్లో వీటి పాత్ర కీలకంగా మారిపోయింది. సైనిక వ్యూహాల్లో డ్రోన్లు అంతర్భాగంగా మారి పోయాయి. గూఢచర్యం నుంచి ప్రత్యక్ష దాడుల వరకు ఈ మానవరహిత వైమానిక వాహనాలు యుద్ధభూమిలో సరికొత్త శకాన్ని ఆరంభించాయి. ఇటీవల భారత్-పాక్ సరిహద్దులో పాకిస్తాన్ నుంచి వచ్చిన వందలాది డ్రోన్లను భారత వాయు రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా కూల్చివేసింది. అలాగే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలోనూ ఇరు దేశాలు డ్రోన్లను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన డ్రోన్లను కలిగి ఉన్న దేశాలు ఏవో, వాటి ప్రత్యేకతలు ఏంటో వివరంగా ఈ వార్తలో తెలుసుకుందాం.డ్రోన్‌లు సాధారణంగా చిన్న లేదా మధ్యస్థ పరిమాణంలో ఉండే మానవరహిత వైమానిక వాహనాలు వీటిని రిమోట్ కంట్రోల్ ద్వారా గానీ, లేదా ముందే ప్రోగ్రామ్ చేసిన మార్గంలో ఆటోమేటిక్‌గా గానీ ఆపరేట్ చేస్తారు. రోబోటిక్స్, ఏరోనాటిక్స్, అత్యాధునిక సెన్సార్ల కలయికతో ఇవి పనిచేస్తాయి. సైనిక అవసరాలకే కాకుండా, డ్రోన్‌లను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, మ్యాపింగ్, నిఘా, వ్యవసాయం (స్ప్రింగ్లింగ్), ప్యాకేజింగ్ డెలివరీ, పరిశోధన, మౌలిక సదుపాయాల తనిఖీ వంటి అనేక రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.అత్యంత ప్రమాదకరమైన డ్రోన్లు కలిగిన దేశాలులి అమెరికా రీపర్ అనే డ్రోన్ ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్ రీపర్ ఇదే. దీనిని అమెరికా తన సొంత అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించింది. శత్రు స్థావరాలను గుర్తించడానికి, ప్రత్యక్ష దాడులు చేయడానికి ఈ డ్రోన్‌ను వినియోగిస్తారు. ఇది ఎక్కువసేపు గాలిలో ఉండగలదు. చాలా ఎత్తులో ఎగరగలదు. లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. రీపర్ దాదాపు 1,900 కిలోమీటర్ల (19,000 కిలోమీటర్లు కాదు) వరకు ప్రయాణించగలదు. అలాగే, 50,000 అడుగుల (సుమారు 15 కిలోమీటర్లు) ఎత్తులో కూడా ప్రయాణించగల సామ ర్థ్యం దీనికి ఉంది. ఒక్కో రీపర్ డ్రోన్ ధర దాదాపు రూ. 125 కోట్ల నుంచి రూ. 250 కోట్ల వరకు ఉంటుంది. అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ల జాబితాలో టర్కీ రెండో స్థానంలో ఉంది. టర్కీ వద్ద బేరక్తార్ అకిన్సీ వంటి శక్తివంతమైన డ్రోన్‌లు ఉన్నాయి. ఇవి తక్కువ ధరలో అధిక నాణ్యత, సమర్థతను కలిగి ఉండటం విశేషం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ వీటిని సమర్థవంతంగా ఉపయోగించింది. ఇటీవల పాకిస్తాన్‌కు టర్కీ సరఫరా కూల్చివేసింది.

## పాక్ తో సంబంధం అంగీకరించిన జ్యోతి మల్హోత్రా



**న్యూఢిల్లీ:**గూఢచర్యం ఆరోపణలతో అరెస్టయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధా లున్నట్లు అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలు స్తోంది. ఒక ఆంగ్ల మీడియా సంస్థ ఈ విషయాన్ని వెల్లడిం చింది. పాక్ హైకమిషన్‌లో పనిచేసే డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్నని జ్యోతి విచారణలో పేర్కొంది. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్ళిన సమయంలో తొలిసారి డానిష్ పరిచయం అయ్యాడని ఆమె వెల్లడించింది.-బ్లాకౌట్ వివ రాలు కూడా పాక్‌కు..ఆపరేషన్ సింధూర్ సమయంలో కూడా జ్యోతి పాక్‌కు సమాచారం చేరవేసినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా ఆ సమయంలో పాక్ సరిహద్దు రాష్ట్రాలను వైమానిక, క్షిపణి దాడుల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం బ్లాకౌట్లు నిర్వహించింది. ఈ సమాచారం కూడా ఆమె డానిష్‌కు చేరవేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దర్యాప్తు బృందం ఆమె నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. దీంతోపాటు.. ఆమెకున్న రెండు బ్యాంకు ఖాతాలను కూడా విశ్లేషిస్తున్నారు. నేటితో జ్యోతి పోలీస్ కస్టడీ ముగియనుంది. ఆమెను హిస్సార్ కోర్టులో హాజరుప ర్చనున్నారు.-డైరీలో పాక్‌పై ప్రేమ..తాజాగా జ్యోతి మల్హోత్రా డైరీ, ఫొటోలు వైరల్‌గా మారాయి. దానిలో ఆమె పాక్‌పై విపరీతమైన అభిమానం చూపించినట్లు అర్థమవుతోంది. అక్కడి ప్రజల నుంచి విపరీతమైన ప్రేమ లభించినట్లు పేర్కొంది. ఆ దేశం క్రేజీగా, కలర్‌ఫుల్‌గా ఉన్నట్లు అభివర్ణించింది.గూఢచర్యంలోకి దించిన 'హ్యాపీనెస్'పాక్ హైకమిషన్ ఉద్యోగి డానిష్ వీసా విభాగంలో పని చేసేవాడు. పంజాబ్‌లోని మలేర్‌కోట్లా ప్రాంతానికి చెందిన గజాల అనే యువతిని కూడా హనీట్రాప్‌లోకి లాగి.. గూఢచర్యానికి వాడుకొన్నట్లు తెలుస్తోంది. ఆమె తన కుటుంబంలోని వారికి వీసాల కోసం ఫిబ్రవరి 2వ తేదీన పాక్ హైకమిషన్‌కు వెళ్ళింది. ఆ మర్నాడు వారి వీసాలు ఎప్పుడు వస్తాయో తెలుసుకొనేందుకు గజాలా ఆంటీ నస్రీన్ బానో హైకమిషన్‌కు వెళ్ళింది. నాడు గజాలా వీసా మినహా అందరివి ఒకే అయినట్లు వెల్లడించారు. అదేనెల 27వ తేదీన హైకమిషన్‌లో వీసా ఆఫీసర్ అంటూ డానిష్ నుంచి గజాలకు మెసేజ్ వచ్చింది. నాటినుంచి ఇద్దరి పరిచయం పెరిగింది. మరో ఫోన్ నెంబర్ నుంచి టెలిగ్రామ్ యాప్ వాడాలని ఆమెకు సూచించాడు. చివరికి ఏప్రిల్‌లో డానిష్ సాయంతో ఆమె పాక్ వీసా పొందింది. ఆ తర్వాత అతడికి పెళ్ళైనట్లు ఆమె గుర్తించింది.మరోవైపు డానిష్ ఆమెను మెల్లగా గూఢచర్యానికి వాడుకోవడం మొదలుపెట్టాడు. సైనిక స్థావరాల సమాచారాలు అడిగేవాడు. ఆ తర్వాత నగదు లావాదేవీలు కూడా నడిపాడు. డానిష్ నెంబర్ గజాలా ఫోన్‌లో 'హ్యాపీనెస్' అనే పేరుతో సేవ్ చేసుకొన్నట్లు గుర్తించారు. పాక్ హైకమిషన్ కార్యాలయానికి వీసా కోసం వచ్చే వారిని ట్రాప్ చేసి వారిని డానిష్ గూఢచర్యానికి వాడుకొనేవాడు. యూట్యూబర్ జ్యోతి కూడా వీసా కోసం వెళ్ళగా ఆమెను.. అతడు ట్రాప్ చేశాడు.

## చంద్రబాబుపై బాంబు వేసిన మావోయిస్టు నేత ఎన్‌కౌంటర్



**నారాయణపూర్ :**ఆపరేషన్ కగార్ లో మావోయిస్టులకు పెద్ద షాక్ తగిలింది. బుధవారం చత్తిస్ గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటరులో మావోయిస్టు సుప్రీం కమాండర్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు హతమయ్యారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కేశవరావు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అలిపిరిలో జరిగిన బాంబు దాడిలో సూత్రధారిగా పోలీసులు చెబుతున్నారు. 2018లో మావోయిస్టు సుప్రీం కమాండర్ గణపతి రాజీనామాతో కేశవరావు ఆ స్థానంలో నియమి తుల య్యారు.వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు తీవ్ర నష్టం జరుగుతోంది. బుధవారం జరిగిన ఎదురుకాల్పులలో సుమారు 28 మంది మరణించారని భద్రతాబలగాలు ప్రకటించాయి. ఇందులో మావోయిస్టు అగ్రనేతలు ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరణించిన వారిలో మావోయిస్టు సుప్రీం కమాండర్ నంబాళ్ల కేశవరావు ఉన్నారని చెబుతున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చాలా మంది గాయపడినట్లు చెబుతున్నారు.కాగా, మావోయిస్టు అగ్రనేత నంబాళ్ల కేశవరావుపై పలు తీవ్రమైన కేసులు నమో దయ్యాయి. 2003లో చంద్రబాబుపై దాడితో పాటు 2010లో సీఆర్పీఫ్ జవాన్ల 70 మందిపై బలిమెలలో జరిగిన దాడిలోనూ ఆయన కీలక సూత్రధారిగా చెబుతున్నారు. అతడిపై సుమారు కోటిన్నర రివార్డు ప్రకటించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బహిర్గతం చేయరాని విషయాలపై వ్యాఖ్యలా?

దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకముఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్ధారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్ధమే కాదు..చిన్న యుద్ధమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్–పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్ధమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందందలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన అనుభవం థరూర్‌కు ఉంది.



ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చిందన్నది కూడా ముఖ్యమే. ఇజ్రాయిల్‌ను, రష్యాను ఇలాంటి సందర్భాల్లో ఒత్తిడి చేయలేక పోయింది. తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే



సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమ్జ్గ÷న్సీచెబుతోంది. అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించ డానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు. బరోవైపు పాక్ అణుదాడి హెచ్చరికలను ప్రధాని మోడీ కూడా కొట్టిపారేశారు. ఇలాంటి హెచ్చరికలతో భారత్‌ను బెదరించలేదరని అన్నారు. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు అమెరికా నచ్చచెప్పే ప్రయత్నం చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా– ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించ లేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా ఇటీవల చోటు చేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ప్రభుత్వ వాదనను విశ్వసించాల్సిందే. ఇందులో ఈకలు పీకాల్సిన పనిలేదు. గతంలో ఇందిర చేసిందే యుద్ధం.,.మోడీ యుద్ధం ఏమీ చేయలేదనడం కూడా సరికాదు. కాంగ్రెస్ నేతలు ఆచితూచి మాట్లాడితే మంచిది. దేశం ముందు అంతా సమానమే. మన భద్రత, సార్వభౌమాధికారం కూడా ముఖ్యమే. ఇలాంటి సమయంలో అనవసర వ్యాఖ్యలు చేసి ప్రపంచం ముందు మనలను మనం చులకన చేసుకోరాదు. ఈ విషయంలో ఖర్గే , రాహుల్ తదితరులు సంయమనం పాటించాలి. అతిగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఉప్పందించే ప్రయత్నం చేయరాదు.

---


# కిరానా హిల్స్ అణుస్థావరమా...



- లేక అమెరికా అణ్వాయుధ నిల్వలా
- ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అనుమనాలు

**న్యూఢిల్లీ,మే21:** పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. ఇంతకూ ఇవి పాక్‌కు చెందినవా లేక, అమెరికా ఇక్కడ దాచిందా అన్న ప్రశ్న వస్తోంది. అంతర్జాతీయ సమాజం కూడా దీనిపై అనుమానాలు వ్యక్తం చే÷–తోంది. కిరానాహిల్స్ సమీపంలో అణుస్థావరాలపై భారత్ వైమానిక దాడుల తరవాతనే హఠాత్తుగా పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ట్రంప్ కూడా దీనిని సమర్థించారు. అందుకే ఇప్పుడు పాక్, అమెరికాల తీరుపై అనుమానాలు వస్తున్నాయి. పాక్‌కు అనుకూలంగా అమెరికా మాట్లాడడం కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే కిరానాహిల్స్‌కు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చన్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్తాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్థాన్‌కు చెందింది కాకపోవచ్చని, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తున్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళుతున్న దృశ్యం కనిపిస్తుంది. సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవచ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికులకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి. పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలిగిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లియర్ వార్‌హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడుతున్నట్లు తెలుస్తోంది. అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామాలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరించారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకిస్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చే లోపే ఆ స్థావరాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్

# ఉత్తరాది నీటి యుద్ధాలు ఆపండి



రోజుకు 4500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశించడంతో తాజాగా రెండు రాష్ట్రాల నీటి పంపకంపై ప్రతిష్టంభన ఏర్పడింది. శనివారం నాడు బిబిఎంబి సమావేశాన్ని పంజాబ్ బహిష్కరించింది. బిబిఎంబి జారీ చేసిన నోటీసుకు అసమ్మతి తెలియజేసింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు ఈ విషయమై ఆలోచించేది లేదని కరాఖండీగా చెప్పింది. వార్షిక బిబిఎంబి నీటి కేటాయింపు సైకిల్ మే 21 నుంచి ప్రారంభం కానున్న తరుణంలో ఈ వివాదం నెలకొనడం గమనార్హం.

పంజాబ్, హర్యానా రాష్ట్రాల మధ్య దశాబ్దాల నాటి నీటి వాటాల వివాదం మళ్లీ భగ్గుమంటోంది. తమ వాటానుంచి ఒక్క నీటి చుక్కయినా పొరుగు రాష్ట్రం హర్యానాకు ఇచ్చేది లేదని పంజాబ్‌లోని ఆప్ నేతృత్వంలోని భగవంత్ మాన్‌సింగ్ ప్రభుత్వం భీష్మించుకుంది. ఈ మేరకు ఇటీవల అసెంబ్లీలో కూడా తీర్మానం చేసింది. నీటి వాటా హక్కులను కాజేయడానికి బిజెపి కేంద్రం వత్తాసుతో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు (బిబిఎంబి) ద్వారా తన హర్యానా ప్రభుత్వంతో ప్రయత్నిస్తోందని పంజాబ్ నీటి వనరుల మంత్రి బరీందర్ కుమాల్ గోయల్ ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా పంజాబ్‌లోని అరవై శాతం పొలాలు భాక్రా కెనాల్ నుంచి సాగు నీటిని పొందుతున్నాయని, అందువల్ల అదనంగా ఏ రాష్ట్రానికీ నీటిని కేటాయించడానికి అవకాశం లేదని తీర్మానం పేర్కొంది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ దీనిపై అఖిల పక్షసమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు దీనికి సంఘీభావం ప్రకటించాయి. అయితే బిజెపి నేతలు గతంలో హర్యానా అదనపు నీటిని పొందగలిగిందని, దీనివల్ల ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించవచ్చని వాదిస్తున్నారు. దీనికి సమాంతరంగా హర్యానా ప్రభుత్వం కూడా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పంజాబ్ నుంచి అదనంగా నీటిని పొందడానికి ఏకగ్రీవంగా తీర్మానించింది. అదనంగా నీటిని విడుదల చేయడానికి పంజాబ్ అంగీకరించిందని హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ చెబుతున్నారు.ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలని అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ అభ్యర్థించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు అదనపు నీటిని విడుదల చేస్తామని పంజాబ్ ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించినప్పటికీ నిప్పుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. అయితే పంజాబ్ నీటిని విడుదల చేయబోమని పట్టుబట్టి కూర్చుంటే హర్యానాకు చెందిన ఎనిమిది జిల్లాలు తీవ్ర జలసంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. శిర్సా, హిసార్, ఫతేబాద్, జింద్, కిథల్, కురుక్షేత్ర, చరి?దాద్రి, భివానీ జిల్లాలకు ప్రస్తుతం దాహార్తిని తీర్చడానికి తక్షణం 4931.90 కోట్ల లీటర్ల నీరు అవసరం కాగా, కేవలం 764.80 కోట్ల లీటర్ల నీరే అందుతోంది. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు ( బిబిఎంబి) రిజర్వాయర్ల నుంచి ఎనిమిది రోజులపాటు

పంజాబ్ అభ్యంతరాన్ని తోసిరాజంటూ హర్యానాకు కేంద్ర హోం కార్యదర్శి గోవింద మోహన్ వత్తాసు పలకడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఏప్రిల్ 30న ఉభయ రాష్ట్రాల అధికారులు బిబిఎంబి సమావేశానికి హాజరయ్యారు. 8500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని బిబిఎంబి ఆదేశించింది. 1910 నాటికే సంకల్పించిన భాక్రానంగల్ నదీ ప్రాజెక్టు స్వాతంత్ర్యం వచ్చాక తొలినాళ్లలో రూపుదిద్దుకుంది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టును నిర్మింప చేశారు. సట్లజ్ నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టులో రెండు భాగాలున్నాయి. భాక్రా డ్యామ్ హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్మాణం కాగా, పది కిలోమీటర్ల దిగువ ప్రవాహంలో పంజాబ్‌లో నంగల్ డ్యామ్ నిర్మించారు. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌గా రాష్ట్రం విడిపోక ముందు భాక్రా నంగల్ ప్రాజెక్టు పంజాబ్ ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలోనే ఉండేది. అయితే మూడు రాష్ట్రాల ప్రయోజనాలను నెరవేర్చడానికి వీలుగా 1966 లో భాక్రా మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటైంది. మళ్లీ 1976లో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డుగా పేరు మార్చుకుంది. అదనంగా మరికొన్ని ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు ఈ బోర్డుకు అప్పగించబడ్డాయి. బియాస్ నదిపై బియాస్ సట్లజ్ లింక్ ప్రాజెక్టు (పాండో డ్యామ్), పాంగ్ డ్యామ్, ఈ రెండూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలు బోర్డుకు దఖలు పడ్డాయి. ఇప్పుడు పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు నీటి కేటాయింపులో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డుదే కీలకమైన పాత్ర. అయినా పంజాబ్, హర్యానా నీటి వాటా విషయంలో బిజెపి ప్రభుత్వ పెత్తనం వివాదాలకు దారి తీస్తోంది.పంజాబ్‌ను నచ్చచెప్పడానికి బదులు ఆదేశించడం వివాదం మరింత ముదురుతోంది. కేంద్రంలోని బిజెపి, హర్యానాలోని బిజెపి ప్రభుత్వానికి అండగా నిలుస్తోంది. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డును అడ్డం పెట్టుకుని పంజాబ్‌పై ఒత్తిడి తెస్తోంది. హర్యానా ఇప్పటికే తనకు కేటాయించిన 104% నీటిని వాడుకుందని, పంజాబ్ పేర్కొంది. అయితే అత్యంత అవసరమైన తాగునీటిని తమకు అందించకుండా పంజాబ్ అడ్డుకుంటోందని హర్యానా వాదిస్తోంది. పహల్గాం ఉగ్రదాడి మారణకాండకు పాక్ ప్రమేయం ఉందని ప్రతీకారంగా పాకిస్తాన్‌తో సింధునదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకోవడమే కాక, అన్ని విధాలా పాక్‌ను టార్గెట్

# నెల్లూరు మంగళం శ్రీను అనిల్ అబ్బాయిపై విరుచుకుపడిన బాబాయ్

**నెల్లూరు:**నెల్లూరులో బాబాయి, అబ్బాయి మధ్య లొల్లి రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే బెజవాడలో బ్రదర్స్ మధ్య గొడవ పొలిటికల్ హీట్ పుట్టిస్తుండగా, నెల్లూరులోనూ రక్త సంబంధీకుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. ఇటీవల నెల్లూరులో టీడీపీ నేతలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రపై మాజీ మంత్రి వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఆయన విమర్శలకు కౌంటరుగా ఈ రోజు మీడియాతో మాట్లాడిన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు సొంత బాబాయ్ కావడం విశేషం.నెల్లూరులో పాన్ షాప్ వద్ద ఖాళీగా కూర్చుని టైం పాస్ చేసే అనిల్ ను రాజకీయాల్లోకి తీసుకువచ్చి కార్పొరేటర్ ను చేస్తే, ఆయన ఇప్పుడు పుష్ప సినిమాలో మంగళం శ్రీనులా తయారయ్యాడని తీవ్ర విమర్శలు చేశారు రూప్ కుమార్. కార్పొరేటర్ నుంచి ఎమ్మెల్యే, ఆ తర్వాత మంత్రి అయిన అనిల్ కుమార్ అవినీతితో తన పరువు తీశాడని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే హెూదాలో అనిల్ చేసిన



దందాలను పూసగుచ్చినట్లు వివరించారు.పుష్ప విలన్ మంగళం శ్రీను మాదిరిగా నెల్లూరు విలన్ గా అనిల్ తయారయ్యాడంటూ రూప్ కుమార్ చేసిన ఆరోపణ తీవ్ర చర్చకు దారితీస్తోంది. కరోనా సమయంలో ఓ ఆస్పత్రి యాజమాన్యాన్ని బెదిరించి లక్షల రూపాయలు దండుకున్నాడని, షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలను రూ.7 లక్షల చొప్పున విక్రయించాడని, ఇరిగేషన్ మంత్రిగా కాంట్రాక్టర్ల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేశాడని తీవ్ర ఆరోపణలు చేశఆరు. అధికారం అడ్డం పెట్టుకుని వందల కోట్లు పోగేశాడు. అధికారం పోయిన తర్వాత చెన్నైకి వెళ్లి దాక్కున్నాడు, దుబాయ్ లో పెట్టుబడులు పెడుతున్నాడని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.అనిల్ ను రాజకీయాల్లోకి ఎందుకు తెచ్చానా? అంటూ ఇప్పుడు తాను బాధ పడుతున్నట్లు ఆయన బాబాయ్ అయిన రూప్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపై అనిల్ చేసిన ఆరోపణలపైనా రూప్ కుమార్ స్పందించారు. జిల్లాలో ఎంపీ వేమిరెడ్డి కంపెనీ ఒక్కటే క్వార్ట్జ్ రవాణా చేయడం లేదని చెప్పారు. అనేక సంస్థలు క్వార్ట్జ్ మైనింగ్, రవాణా చేస్తున్నాయని తెలిపారు. ఇక నెల్లూరు సిటీకి చెందిన అనిల్ కుమారుకు వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం క్వార్ట్జ్ మైనింగుతో ఏంటి సంబంధమని నిలదీశారు. గత ప్రభుత్వంలో ఇల్లీగల్ మైనింగు జరిగింది కాబట్టే ఫైన్స్ వేశారు. కూటమి ప్రభుత్వంలో యే మైన్స్ మీదా ఫైన్స్ వేయలేదని చెప్పారు.గత ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూ అప్పటి ముఖ్యమంత్రి జగన్ జైలుకు వెళితే తానే ముఖ్యమంత్రి అవుతానని అనికుమార్ చెప్పినట్లు రూప్ కుమార్ తీవ్ర ఆరోపణ చేశారు. 2014లో ఓ క్రికెట్ బుకీ నుంచి రూ.5 లక్షలు పార్టీ ఫండ్ కూడా తీసుకున్నాడని ఆరోపించారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు బాబాయ్.

# మామలా ఉన్నాడు కాబట్టి చంపేశా అమెరికాలో భారతీయ యువ వ్యాపారవేత్త దారుణ హత్య




**అమెరికా:**అమెరికాలో భారతీయ సమాజం మరోసారి దిగ్భ్రాంతికి గురైంది. టెక్సాస్‌లోని ఆస్టిన్ నగరంలో ఒక భారత సంతతికి చెందిన యువ వ్యాపారవేత్త దారుణ హత్యకు గురయ్యాడు. ఒక సాధారణ బస్సు ప్రయాణంలో జరిగిన ఈ ఊహించని దాడి, స్థానిక భారతీయులలో భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు, దాని వెనుక ఉన్న ఆశ్చర్యకరమైన కారణం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మే 14న టెక్సాస్ రాజధాని ఆస్టిన్‌లోని ఒక పబ్లిక్ బస్సులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. అక్షయ్ గుప్తా (30) అనే భారత సంతతికి చెందిన యువకుడు, తన హెల్త్-టెక్ స్టార్టప్ కంపెనీకి సహ-వ్యవస్థాపకుడిగా ఉన్నాడు. అతను బస్సులో ప్రశాంతంగా వెనుక సీటులో కూర్చుని ఉండగా అదే బస్సులో ఉన్న మరో భారతీయ వ్యక్తి దీపక్ కండేల్ (31) అకారణంగా అతనిపై కత్తితో దాడి చేశాడు.ఈ దాడి ఎంత ఊహించని విధంగా జరిగిందంటే.. అక్షయ్ గుప్తాకు ఎలాంటి ప్రతిఘటనకు అవకాశం దొరకలేదు. రక్తపు మడుగులో పడిపోయిన అక్షయ్ గుప్తాను అధికారులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయినట్లు ఆస్టిన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ధృవీకరించింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు. ఈ దృశ్యాల ఆధారంగా.. అక్షయ్ గుప్తాకు, నిందితుడు దీపక్ కండేల్‌కు మధ్య ఎలాంటి ఘర్షణ కానీ, వాగ్వాదం కానీ జరగలేదని స్పష్టమైంది. కండేల్ ఎటువంటి రెచ్చగొట్టడం లేకుండానే అక్షయ్ గుప్తాపై వేటకత్తి లాంటి ఆయుధంతో దాడి చేశాడు. దాడి చేసిన తర్వాత కండేల్ ఇతర ప్రయాణీకులతో కలిసి బస్సు దిగి పారిపోయే ప్రయత్నం చేశాడు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. అతనిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.స్థానిక మీడియా నివేదికల ప్రకారం.. నిందితుడు దీపక్ కండేల్‌కు 2016 నుంచి నేర చరిత్ర ఉన్నట్లు బయటపడింది. అతనికి తీవ్రమైన నేరాలు సహా విస్తృతమైన అరెస్టు చరిత్ర ఉందని, కానీ ప్రాసిక్యూటర్లు అతనిపై అనేకసార్లు కేసు నమోదు చేయడానికి నిరాకరించారని కోర్టు రికార్డుల ద్వారా తెలుస్తోంది. గతంలో కనీసం 12 సార్లు అతను అరెస్టయినట్లు సమాచారం. ఈ దారుణ హత్యకు నిందితుడు దీపక్ కండేల్ చెప్పిన కారణం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అక్షయ్ గుప్తా తన మామను పోలి ఉండడం వల్లే తాను అతడిని పొడిచి చంపినట్లు పోలీసులకు అంగీకరించాడు. ఈ అసాధారణమైన, షాకింగ్ కారణం కేసును మరింత క్లిష్టతరం చేస్తోంది. నిందితుడి మానసిక స్థితిపై కూడా పోలీసులు దృష్టి సారించారు.అక్షయ్ గుప్తా ఒక ప్రతిభావంతుడైన యువ పారిశ్రామికవేత్త. అతను పెన్ స్టేట్ యూనివర్శిటీ (%ూవఅఅ ె్ఞవ ఖఅఱఙవతీంఱ్వ%) నుంచి మాస్టర్స్ పూర్తి చేశాడు. తన హెల్త్-టెక్ స్టార్టప్ ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లను కూడా కలిశాడు. వ్యాపార ప్రపంచంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్న అక్షయ్ గుప్తా, ఇలా అకారణంగా హత్యకు గురవడం భారతీయ సమాజాన్ని కలచివేసింది.అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈ విషాద ఘటనతో తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. అమెరికాలో భారత సంతతి ప్రజలపై జరుగుతున్న దాడులు, హత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. అక్షయ్ గుప్తా హత్య కేసు భారతీయ సమాజంలో ప్రశ్నలను లేవనెత్తుతోంది.

# పాకిస్తాన్ ప్రధానికి భారత్ లోని ఆ గ్రామమంటే మమకారం

**న్యూఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్న వేళ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చి, అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అత్యంత ధనిక కుటుంబాల్లో ఒకటిగా పేరుగాంచిన షరీఫ్ కుటుంబం మూలాలు కశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఉన్నాయనే వాస్తవం ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది. బ్రిటిష్ రచయిత లైవెన్ అనటోల్ తన పుస్తకం “పాకిస్థాన్ ఎ హార్డ్ కంట్రీ”లో వీరి పూర్వీకులు కశ్మీరీ అని పేర్కొనడం విశేషం.జాతి ఉమ్రా: షరీఫ్ కుటుంబానికి ఎంతో ఇష్టమైన గ్రామంఈ కుటుంబం బ్రిటిష్ హయాంలోనే కశ్మీర్ నుంచి అమృత్‌సర్‌కు సమీపాన ఉన్న “జాతి ఉమ్రా” గ్రామానికి తరలి వెళ్లింది. షరీఫ్ కుటుంబానికి ఈ గ్రామం అంటే ఎంతో ఇష్టమని స్థానికులు చెబుతున్నారు. అందుకే, ప్రస్తుత ఉద్రిక్తతలు తమను తీవ్రంగా బాధిస్తున్నాయని



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో షరీఫ్ పూర్వీకులకు ఒక “హవేలీ” (భవంతి) ఉండేది. అది ఇప్పుడు గురుద్వారాగా మారిందని, అందులో ఉచితంగా భోజనం అందించే లంగర్ హాల్ కూడా నిర్మిస్తున్నట్లు స్థానికుడు హర్దీప్ సింగ్ తెలిపారు. హవేలీ నుండి గురుద్వారా వరకు: షరీఫ్ కుటుంబ ఉదారతహర్దీప్ సింగ్ కథనం ప్రకారం.. “1976లో షెహబాజ్ షరీఫ్ సోదరుడు అబ్బాస్ షరీఫ్ తమ హవేలీని మా గ్రామానికి విరాళంగా ఇచ్చారు. అబ్బాస్ ఒక వ్యాపారవేత్త. తరచూ ఈ ప్రాంతానికి వచ్చేవారు. 2013లోనే ఆయన మరణించారు. అప్పట్లో హవేలీ పక్కనే చిన్న గురుద్వారా కూడా ఉండేది. గ్రామస్థుల విరాళాలతో దీనిని అభివృద్ధి చేసుకున్నాం” అని హర్దీప్ సింగ్ వెల్లడించారు. షరీఫ్ కుటుంబం తమ పూర్వీకుల గ్రామం పట్ల చూపిన ఈ మమకారం, వారి ఉదారత, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా సానుకూలతకు ఒక నిదర్శనంగా నిలుస్తుంది.ఈ ఆసక్తికర విషయాలు, రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించినప్పటికీ, సామాజిక, చారిత్రక బంధాలు ఎంత బలంగా ఉంటాయో తెలియజేస్తున్నాయి. జాతి ఉమ్రా గ్రామం, షరీఫ్ కుటుంబంతో దానికున్న అనుబంధం, ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత సంబంధాలకు మార్గం సుగమం చేస్తుందని ఆశిద్దాం.

# రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్న కీలక నేత



**విజయవాడ** :విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ అలియాస్ నాని మనసు మార్చుకున్నారా? రాజకీయాల నుంచి తప్పుకుం టున్న ట్లు ఏడాది క్రితం ప్రకటించిన ఆయన మళ్లీ రీ ఎంట్రీకి ప్లాన్ చేస్తున్నారా? తన రాజకీయ పునరాగమనంపై ఎప్పటి కప్పుడు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండిస్తున్నప్పటికీ తాజాగా ఆయన బీజేపీ నేతలతో చర్చించారని ప్రచారంపై మళ్లీ ఊహా గానాలు మొదలయ్యాయి. రాజకీయ సన్యాసం తీసుకున్నా, తన తమ్ముడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అలియాస్ చిన్ని టార్గెట్ గా కొన్నిరోజులుగా నాని చేస్తున్న విమర్శలు ఈ ప్రచా రానికి బలాన్ని చేకూరుస్తున్నాయని అంటున్నారు.మాజీ ఎంపీ కేశినేని నాని మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవ్వనున్నారని రాజధాని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత తాను రాజకీయాల నుంచి విరమించుకుంటున్నట్లు నాని ప్రకటించారు. విజయవాడలోని తన కార్యాలయం కేశినేని భవన్ కి ఉన్న వైసీపీ బ్యానర్లు తొలగించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేనట్లే ఉన్నప్పటికీ, కొద్దిరోజులుగా ఆయన సోషల్ మీడియాలో చేస్తున్న ప్రకటనలతో నానికి మళ్లీ రాజకీయాలపై మనసు మళ్లిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.తన సోదరుడు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో నానికి రాజకీయ, ఆర్థిక, కుటుంబ పరమైన విభేదాలు ఉన్నాయి. ఈ కారణంగా చిన్ని టార్గెట్ గా నాని తన సోషల్ మీడియా ఖాతాల్లో సంచలన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆయనకు రాజకీయంగా యాక్టివ్ ఉండాలనే ఆలోచన ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో లేని వ్యక్తికి రాజకీయాల్లో యాక్టివ్ గా ఉన్నవారిని టార్గెట్ చేయాల్సిన అవసరమేంటనే ప్రశ్న తలెత్తుతోంది. ఏదో సామాజిక కోణంలో ఆయన ఈ ఆరోపణలు చేస్తున్నారని భావించినా, కేవలం ఎంపీ చిన్నిని టార్గెట్ చేయడం, అందునా ఆయన నానికి రాజకీయ ప్రత్యర్థి కావడంతో మాజీ ఎంపీ రాజకీయ ఆసక్తిపై ఊహాగానాలకు తావిస్తోందని అంటున్నారు.రెండు సార్లు విజయవాడ ఎంపీగా టీడీపీ నుంచి గెలిచిన కేశినేని నాని.. గత ఎన్నికల ముందు పార్టీ వైఖరిపై కినుక వహించి వైసీపీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా మూడో సారి విజయవాడ పార్లమెంటుకు పోటీ చేశారు. అయితే కూటమి హవాతో సొంత తమ్ముడి చేతిలోనే ఓటమి చెందారు. రెండు సార్లు ఎంపీగా చేసిన తాను ఓడిపోవడాన్ని జీర్ణించుకోలేక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. వైసీపీలో ఇమడలేకపోవడం, టీడీపీలో పునరాగమనానికి చాన్స్ లేకపోవడంతో బీజేపీ పెద్దలతో ఆయన సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. తన ఆర్థిక పరిస్థితుల వల్ల బీజేపీలో చేరడం మంచిదనే ఆలోచనతో ఆయన ఉన్నారని అంటున్నారు.కొన్నిరోజులుగా విజయవాడ ఎంపీ చిన్నిపై యుద్ధం టార్గెట్ చేశారని అంటున్నారు.

# ఇజ్రాయెల్ టార్గెట్ లో ఇరాన్ అణుకేంద్రాలు అమెరికా కంట్లో కారం

**అమెరికా:**2023 అక్టోబరు 7.. ఇజ్రాయెల్ లోకి చొరబడి హమాస్ మిలిటెంట్లు మారణహెూమం సాగించారు.. ఆ మరుసటి రోజు నుంచే ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించింది.. కొద్ది రోజులకు ఇది లెబనాన్ కు పాకింది.. తర్వాత సిరియాకు విస్తరించింది.. అక్కడ ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్జీసీ)ని హతమార్చింది.. ఇరాన్ పదేపదే ఇజ్రాయెల్ కు టార్గెట్ అయింది. ఇరాన్ ప్రతిగా ఇజ్రాయెల్ పైకి రాకెట్లు పంపింది.. ఆ తర్వాత ఇజ్రాయెల్ సైతం దాడికి దిగింది. వాస్తవానికి ఈ రెండు దేశాల మధ్య దూరం 2,300 కిలోమీటర్లకు పైనే.ఇక ఇజ్రాయెల్ ఎప్పుడైనా సరే ఇరాన్ అణు స్థావరాల మీద దాడి చేస్తుందనే ఆందోళన అప్పట్లో వ్యక్తమైంది. వాస్తవానికి ఇరాన్ అణ్వస్త్ర దేశం. అంతేకాక అమెరికాకు ఎప్పటినుంచో కంట్లో నలుసు. అలాంటి దేశంతో అమెరికా గత పాలకులు అందరూ కయ్యాలు పెట్టుకునేవారు. అనేక ఆంక్షలు కూడా విధించారు. దీంతో ఇరాన్ రష్యాకు బాగా దగ్గరైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



మాత్రం ఇరాన్ తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇదే సమయంలో ఓ ముఖ్యమైన విషయం బయటపడింది. ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్లాన్ చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలు పసిగట్టాయి. ఒకవేళ అదే జరిగితే ఇరాన్ తో తన సయోధ్య ప్రయత్నాలు దెబ్బతింటాయని ఆందోళన చెందారు. ఇరాన్ అణ్వస్త్ర కేంద్రాలపై దాడులకు సంబంధించి ఇజ్రాయెల్ తుది నిర్ణయం ఏమిటనేది తేలలేదు. ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం, అమెరికాలోని ఆ దేశ రాయబార కార్యాలయం కూడా ఈ ఊహాగానాలను ఖండించలేదు.బెదిరించి.. దారిలోకి తెచ్చుకుని..ఇరాన్ అణ్వాయుధాలను మరింతగా పెంచుకోకుండా అమెరికా ఒప్పందం కుదుర్చుకోవాలని చూస్తోంది. గతంలో ఉన్న ఒప్పందానికి కొనసాగింపుగా మరో ఒప్పందం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు ట్రంప్. దీనికోసం ఒమన్ లో చర్చ లు సక్సెస్ అయ్యాయని అంటున్నారు. కొత్తగా ఒప్పందం చేసుకోకుంటే.. ఇరాన్ పై సైనిక చర్యకు దిగుతామని ట్రంప్ బెదిరించారు. కానీ, దీనికిముందే ఇజ్రాయెల్ అణు చేయడం గమనార్హం

# తెలంగాణలో ఎన్డీఏ బీజేపీతో టీడీపీ, బీఆర్ఎస్ దోస్తీ




**అమరావతి:**తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రేవంత్ ప్రభుత్వం పైన బీజేపీ, గులాబీ పార్టీలు కొత్త వ్యూహాలతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకటేనంటూ కొంత కాల ంగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసుల వెనుక బీజేపీ - కాంగ్రెస్ ఉన్నాయని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. అయితే, తాజాగా మరో సంచలన సమీకరణ తెలంగాణ రాజకీయాల్లో తెర మీదకు వచ్చింది. ఇప్పుడు అదే రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారుతోంది.ఏపీలో టీడీపీ, జనసేనతో జత కట్టిన బీజేపీ ఎన్డీఏ కూటమిగా అధికారంలోకి వచ్చింది. తెలంగాణ లోనూ ఎన్డీఏ విస్తరణ దిశగా బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నట్లుగా కొంత కాలంగా ప్రచారం జరుగు తోంది. అయితే, ఎన్డీఏ విస్తరణ పైన బీజేపీ.. టీడీపీ నేతలు స్పందించ లేదు. టీడీపీ మాత్రం తిరిగి తెలంగాణలో బలం పెంచుకునేలా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది. ఇక, ఇదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత.. ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేసారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్దం అవుతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా సంచలనంగా మారాయి.
ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని మల్లు రవి ధీమా వ్యక్తం చేసారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులకు తమకు సంబంధం లేదని మల్లు రవి స్పష్టం చేసారు. కేసీఆర్ రాజ్యాంగానికి అతీతుడు కాదని వ్యాఖ్యానించారు. కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలని సూచించారు. గతంలో పలువురు ముఖ్యమంత్రులు కేసులు వస్తే ఎదుర్కొన్నారని.. జైలుకు వెళ్లారని గుర్తు చేసారు.విద్యుత్ కమిషన్ విషయంలో కేసీఆర్ తప్పు చేసారని.. ఇప్పుడు కాళేశ్వరం విచారణకు సహకరించాలని రవి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయని. ప్రజా మద్దతు ఉన్న ప్రభుత్వాన్ని ఏం చేయలేరని వ్యాఖ్యానించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వం కొనసాగటం తో పాటుగా తిరిగి అధికారంలోకి వస్తుందని రవి ధీమా వ్యక్తం చేసారు.

# 60 ఏళ్ల వయసులో కలిసిన అన్నాదమ్ములు..



**రాజన్న సిరిసిల్ల** :టాలీవుడ్ డైరెక్టర్ వేణు యెల్దండి.. ఏ ముహూర్తాన బలగం సినిమా తీశాడో తెలియదు.. గానీ ఈ సినిమా ప్రభావం ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో నాటుకు పోయింది. ఈ సినిమా రెండు అద్భుతాలు చేసింది. ఒకటి ఎలాంటి సందడి.. సప్పుడు లేకుండా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. రెండు ఎన్నో కుటుంబాలను ఈ సినిమా కలిపింది. అలా ఈ సినిమా మరో కుటుంబాన్ని నిలబెట్టింది.బలగం సినిమాను ఊళ్లలో పంచాయితీల వద్ద ప్రత్యేక తెరలను ఏర్పాటు చేసి మరీ ప్రదర్శించారు. ఎలాంటి ఖర్చు లేకుండా ప్రజలకు ఉచితంగా చూపించారు స్థానిక నాయకులు. ఈ సినిమాను చూసి కంటతడిపెట్టనివారు లేరు. కుటుంబాల్లోని బంధాలు, బంధుత్వాల విలువలు గురించి కళ్లకు కట్టినట్లు చూపించాడు డైరెక్టర్ వేణు యెల్దండి. అలా బలగం సినిమాను గుర్తుచేసుకుని అన్నాదమ్ములు కలిశారు.చిన్న చిన్న మనస్పర్థలతో 10 ఏళ్ల క్రితం విడిపోయిన ఆ అన్నాదమ్ములు ఎట్టకేలకు కలిసిపోయారు. 60 ఏళ్ల వయసులో పంతాలు విడిచిపెట్టి ఒక్కటయ్యారు. దీంతో ఇరు కుటుంబాలతో పాటు ఆ గ్రామంలో సందడి నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, కొలనూరు గ్రామానికి చెందిన మామిండ్ల నాగయ్య, మామిండ్ల రాములు అన్నదమ్ములు. పదేళ్ల క్రితం చిన్న చిన్న మనస్పర్థలతో విడిపోయారు. ఒకే ఊరిలో ఉంటున్నా మాట్లాడుకోవడం మానేశారు.అయితే ఇరు కుటుంబాలు కలిసిపోవాలని మామిండ్ల నాగయ్య కుమారుడు శ్రీనివాస్.. ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఈ క్రమంలో ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో నాగయ్య, రామయ్యల మేనల్లుడు కూన తిరుపతి మరణి ంచాడు. దీంతో తిరుపతి అంత్యక్రియల్లో అన్నదమ్ములు ఇద్దరు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఇద్దరిని కలపాలని శ్రీనివాస్ యత్నించాడు.వారికి పాత రోజులు, జ్ఞాపకాలను గుర్తు చేశాడు. దీంతో ఇద్దరూ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో వాళ్లిద్దరూ ఆలింగనం చేసుకుని కంట తడి పెట్టుకున్నారు. ఈ దృశ్యాలు చూసి అక్కడ ఉన్నవాళ్లు కూడా కంట తడి పెట్టుకున్నారు. కాటికి వెళ్లే ముందు పంతాలు, పట్టింపులు ఎందుకని.. ఇక నుంచి అందరం కలిసి బతుకుదామని అనుకున్నారు.

# భారీ వర్షాల హెచ్చరిక పంపిన బంగాళాఖాతం



**హైదరాబాద్** :మే నెలలో ఎండలు మండుతాయి అని అందరూ భావించిన సమయంలో ఊహి ంచని విధంగా వర్షాలు కురుస్తు న్నా యి. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్ప డిన కారణంగా రానున్న ఐదు రోజులు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ప్రస్తుతం బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగుతుండగా, రాబోయే 12 గంటల్లో అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ ప్రకటించింది.బంగాళాఖాతంలో వాయుగుండం.. భారీ వర్షాలునేడు అర్ధరాత్రికి బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, అది రేపు అర్ధరాత్రికి వాయుగుండంగా మారుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే 36 గంటల్లో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడుతున్న కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలోని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది .తెలంగాణా జిల్లాలకు భారీ వర్ష సూచనమే 26వ తేదీ వరకు వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ఇప్పటికే హన్మకొండ, వరంగల్, కోదాడ, సూర్యాపేట, హుజూర్నగర్ వంటి ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నట్టు వాతావరణ శాఖ స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో పశ్చిమ, తూర్పు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్టుగా వెల్లడించింది.15 జిల్లాలకు భారీ వర్ష సూచననిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్నగర్, వనపర్తి, జోగులాంబ, నారాయణపేట, గద్వాల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మొత్తం 15 జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.రాగల 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# అబ్బురపరుస్తున్న వరంగల్ రైల్వే స్టేషన్ అందాలు



**వరంగల్** :ఒకప్పుడు రైల్వే స్టేషన్ లు ఎలా ఉండేవో మనకంతా తెలుసు.. కానీ ఇప్పుడు రైల్వే స్టేషన్ల రూపు రేఖలు మార్చేస్తుంది భార తీయ రైల్వే. అమృత్ భారత్ స్టేషన్ ల పథకం లో భాగంగా ఊహించని విధంగా అభివృద్ధి చేస్తుంది. తెలంగాణా రాష్ట్రం లోనూ మొత్తం 40స్టేషన్లను అభివృద్ధి చేస్తూ జాతికి అంకితం ఇస్తుంది. ఇక ఆ క్రమంలోనే అందంగా ముస్తాబైన చారిత్రక వరంగల్ రైల్వే స్టేషన్ పై వన్ ఇండియా స్పెషల్ స్టోరీఅధునాతనంగా వరంగల్ రైల్వేస్టేషన్వరంగల్ రైల్వేస్టేషన్.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయడానికి ప్రారంభించిన అమృత్ భారత్ స్టేషన్స్ స్కీమ్ లో అభివృద్ధి చేయబడింది. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో భాగంగా 25.41కోట్ల నిధులతో నిర్మించిన అధునాతన వరంగల్ రైల్వే స్టేషన్ భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయబడుతున్న ఈ రైల్వేస్టేషన్ ఎటు చూసినా అధునాతనంగా తయారైంది.దాదాపు 6వేల కోట్లతో దేశవ్యాప్తంగా 1200 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు కేంద్రం ప్రణాళిక రూపొందించి చేస్తున్న అమృత్ స్టేషన్ల పథకంలో భాగంగా వైభవాన్ని సంతరించుకుంది వరంగల్ రైల్వే స్టేషన్. ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుంది. కాకతీయుల వైభవం ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చంద్రబాబు పై బాంబుదాడి సూత్రధారి సహా 28 మావోయిస్టుల హతం



**న్యూఢిల్లీ:**ఆపరేషన్ కగార్ దూకుడు కొనసాగుతోంది. చత్తీస్ ఘడ్ అడవుల్లో తొపాకుల మోత మోగుతోంది. మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టు ముట్టాయి. దీంతో, మరో సారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. దాదాపు 28 మంది మావోయిస్టులు ఈ ఎన్ కౌంటర్ లో మరణించినట్లు తెలుస్తోంది. ఇందులో చంద్రబాబు పైన అలిపిరి లో బాంబుదాడి సూత్రధారి నంబాల కేశవరాజు అలియాస్ బసవరాజు మరణించినట్లు సమాచారం.ఎదురు కాల్పుల్లోచత్తీస్ ఘడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపుర్ జిల్లాలోని అబూజ్ మడ్‌లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలైనట్లు తెలుస్తోంది. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో 28 మంది మవోయిస్టులు మరణించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్?గఢ్ హెూంమంత్రి విజయ్ వర్మ తెలిపారు.ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతు న్నట్టు సమచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగు తోంది. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాఢ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు.

## జగన్ అరెస్ట్ ప్రచారం వేళ మిథున్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి:**ఏపీలో లిక్కర్ కేసు విచారణ వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ ముఖ్య నేత లు పలువురు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. ఈడీ ఈ కేసులో విచారణ కు సిద్దం అయింది. రాజ్ కసి రెడ్డి స్టేట్మెంట్ తీసుకో నుంది. ఈ కేసులో మాజీ సీఎం జగన్ ను అరెస్ట్ చేస్తారంటూ పెద్ద ఎత్తున పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. కాగా, లిక్కర్ కేసు అంశం పైన వైసీపీ లోక్ సభ పక్ష నేత మిథున్ రెడ్డి ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు.లిక్కర్ కేసు విచారణ ఎదుర్కొంటున్న ఎంపీ మిథున్ రెడ్డ కీలక వ్యాఖ్యలు చేసారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాలకు చెందిన పార్టీ సమన్వయకర్తలు, అనుబంధ విభా ల నేతలతో మిథున్‌రెడ్డి సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏడాదిగా రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని ధ్వజమెత్తారు. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర?త్వమన్నారు. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల ఎండీయూ వాహనాలపై ఆధారపడ్డ 10 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.ప్రజలకు ఉపయోగకరమైన సంక్షేమ పథకాలను రద్దు చేసి చంద్రబాబు రాక్షసానందం పొందుతున్నారని మండిపడ్డారు.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అసలు మద్యం కుంభకోణం జరగలేదన్నారు. కట్టు థలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మిథున్ మండిపడ్డారు. సంక్షేమ పథకాలు.. హామీలు అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ కక్ష్య సాధింపులు పెరిగాయని... వైసీపీ శ్రేణులను వేధిస్తు న్నారని పేర్కొన్నారు. లిక్కర్ స్కాం పేరుతో కేసులు..అరెస్ట్ లతో భయ పడేది లేదని మిథున్ రెడ్డి తేల్చి చెప్పారు. ఇప్పటికే ఇదే కేసు గురించి జగన్ సైతం సీరియస్ గా స్పందించారు. మ్యాను క్చర్ విట్నెస్ సృష్టిస్తున్నారని మండి పడ్డరు. వారికి సంబంధించిన ఒక వ్యక్తిని తీసుకొచ్చి ఆయన్ను అప్రూవర్ పేరుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిస్తున్నారని దుయ్యబట్టారు. ఒక మ్యానుఫ్యాక్చర్ ఎవిడెన్స్ క్రియేట్ చేస్తూ ఆ మనిషితో, ఈ మనిషి పేరు చెప్పించి అరెస్టు చేస్తున్నారన్నారు. కేసులు.. జైళ్లకు భయపడేది లేదని జగన్ తేల్చి చెప్పారు.

## హనుమాన్ జయంతి వేడుకలకు సిద్ధమైన తిరుమల, యాదాద్రి



**తిరుమల:**హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ప్రముఖ ఆంజనేయ స్వామి ఆలయాలలో మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళ దశమి నాడు హను మాన్ జయంతి వేడుకలను నిర్వహిస్తారు. ఈ సంవత్సరం మే 22వ తేదీన హనుమాన్ జయంతిని జరుపుకోబోతున్నాం. ఈ క్రమంలో మే 22వ తేదీన టీటీడీ అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించనుంది.తిరుమలలో హనుమాన్ జయంతి వేడుకలు ఇక్కడేతిరుమల శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయ స్వామి వారికి, అలాగే కాలినడక బాటలో ఏడవ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి పండుగ నాడు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు .తిరుమలలోని జపాలి తీర్థంలో కూడా ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.

## టీటీడీలో కీలక నియామకాలు, ఏరి కోరి వారి మార్గదర్శకంలోనే ఇక



**తిరుమల:**టీటీడీలో కీలక నియామకాలు జరిగాయి. తాజాగా జరిగిన టీటీడీ పాలక మండలి సమావేశంలోనూ పలు నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసారు. తిరుమలలో భక్తుల రద్దీకి అనుగుణం గా నిర్ణయాలు తీసుకుం టున్నారు. భక్తుల రద్దీ సాధారణంగా ఉండటంతో సిఫ ారసు లేఖలను తిరిగి స్వీకరిస్తున్నారు. తిరుమల ఆలయ భద్రతను దృష్టిలో పెట్టుకుని యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడాలని నిర్ణయం. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఆధికారులను పాలక మండలి తాజా గా ఆదేశించింది.ఆగమ సలహా కమిటీటీటీడీ గత మార్చి నెలలో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు టీటీడీ ప్రస్తుత వైఖానస ఆగమ సలహా కమిటీని రద్దుచేసి, కొత్త కమిటీని నియమించింది. ఐదుగు రు సభ్యులతో కూడిన కొత్త వైఖానస ఆగమ సలహా కమిటీని ఏర్పాటు చేసారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు ఎ.ఎస్.శ్రీ కృష్ణ శేషాచలం దీక్షితులు, ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలోని వైఖానస ఆగమ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పరాశరం భవనారాయణాచార్యులు, చెన్నైకు చెందిన పీ.కే.వరదన్ భట్టాచార్యార్, శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయంలోని సంభావన అర్చకులు ఏ.అనంత శయన దీక్షితులు, మాజీ అర్చకులు ఏ.ఖద్రీ నరసింహాచార్యులను నూతన ఆగమ సలహా కమిటీలో సభ్యులుగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీరి పదవీ కాలం రెండేళ్ల పాటు కొనసాగనుంది.టీటీడీ ముఖ్య నిఘా, భద్రతాధికారి (సీవీఎస్‌వో)గా కేవీ మురళీకృష్ణను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నంలోని 16వ బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేస్తున్న మురళీకృష్ణ ఇకపై టీటీడీ సీవీఎస్‌వోగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. గతంలో తిరుపతి, తిరుమలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. తిరుమల శ్రీవారి సేవకు అవకాశం రావడం సంతోషంగా ఉందని.. భక్తుల, టీటీడీ భద్రతకు చర్యలు తీసుకుంటానని మురళీ కృష్ణ చెప్పుకొచ్చారు. ఇక.. తాజాగా జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలోనూ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసారు. ?తిరుమలలోని విశ్రాంత భవనాల పేర్లు మార్పులో మిగిలిన ఇద్దరు దాతలు స్పందించలేదు. దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టీటీడీనే మార్పు చేయాలని నిర్ణయించారు.తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి తీసుకున్నారు.

## రూ.85,000 కోట్ల డీల్ భారత్ భారీ చమురు నౌకల కొనుగోలుకు సిద్ధం



**న్యూఢిల్లీ:**ప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు దిగుమతిదారుగా ఉన్న భారతదేశం, తన ఇంధన భద్రతను పటిష్టం చేసుకోవడానికి ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో క్రూడాయిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి సుమారు రూ.85,000 కోట్ల (దాదాపు 10 బిలియన్ డాలర్లు) వ్యయంతో 112 భారీ క్రూడాయిల్ రవాణా నౌకలను (క్రూడ్ క్యారియర్స్) కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ బృహత్తర ప్రణాళిక 2040 నాటికి పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమాచారాన్ని 'బ్లూమ్‌బెర్గ్' నివేదించింది.భారతదేశం తన ఇంధన అవసరాల కోసం పెద్ద మొత్తంలో ముడిచమురును దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుతం, దేశీయ చమురు కంపెనీలు ఎక్కువగా అంతర్జాతీయ సంస్థల నుండి పాత నౌకలను అద్దెకు తీసుకుంటున్నాయి. దీనివల్ల కొన్ని కీలకమైన సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తలెత్తుతున్న భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, సంఘర్షణలు చమురు సరఫరా మార్గాలను ప్రభావితం చేస్తున్నాయి. సొంత నౌకాదళం ఉంటే, ఇలాంటి పరిస్థితుల్లోనూ నిరంతర సరఫరాకు ఆటంకాలు కలగవు. సొంత నౌకలు ఉండటం వల్ల దిగుమతులపై విదేశీ కంపెనీల ఆధిపత్యాన్ని తగ్గించి, వ్యయాలను కూడా తగ్గించుకోవచ్చు.దేశ ఆర్థిక వ్యవస్థకు ఇంధనం అత్యంత కీలకం. స్థిరమైన, సురక్షితమైన ఇంధన సరఫరా దేశ భద్రతకు అత్యవశ్యం. ప్రస్తుతం అద్దెకు తీసుకుంటున్న నౌకల్లో చాలావరకు పాతబడిపోయాయి. వాటి నిర్వహణ వ్యయం కూడా ఎక్కువ. ఈ ప్రణాళిక ద్వారా భారతదేశంలో నౌకానిర్మాణ రంగానికి భారీ ప్రోత్సాహం లభిస్తుంది.పెట్రోలియం షిప్పింగ్ మంత్రిత్వ శాఖలు ఈ ప్రణాళికను అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రణాళికలో ముఖ్యంగా స్వదేశీ నౌకానిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. విదేశీ భాగస్వామ్యంతో అయినా సరే, భారతదేశంలోనే నిర్మించిన నౌకలను మాత్రమే కొనుగోలు చేస్తారు. ఈ ప్రణాళికలో మొదటి దశలో 79 నౌకలను కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 30 మధ్యశ్రేణి నౌకలు ఉంటాయి. ఈ నెలాఖరులోపు 10 నౌకల కొనుగోలుకు సంబంధించిన తొలి ఆర్డర్ విడుదలయ్యే అవకాశం ఉంది. భారతదేశం తన నౌకాదళంలో స్థానికంగా నిర్మించిన క్రూడాయిల్ క్యారియర్‌ల వాటాను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుండి 2030 నాటికి 7 శాతానికి, మరియు 2047 నాటికి 69 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశం తన క్రూడాయిల్ శుద్ధి సామర్థ్యాన్ని 2030 నాటికి ప్రస్తుతం ఉన్న 250 మిలియన్ టన్నుల నుంచి ఏటా 450 మిలియన్ టన్ను లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## టీలను మంచి నీళ్లలా తాగేస్తున్నారు ఒక్కొక్కరు ప్రతేడాది ఎన్ని కిలోల టీపొడి వాడుతారో తెలుసా



**హైదరాబాద్ :**టీ అంటే కేవలం అలసట తీర్చుకోవడానికి మాత్రమే కాదు. కొన్ని దేశాల్లో అది ఒక ఆచారంగా, సంప్రదాయంగా మారిపోయింది. దీనికి టర్కీ (తుర్కియే) బెస్ట్ ఉదాహరణ. అక్కడ టీ కేవలం ఒక డ్రింక్ కాదు, వాళ్ళ సంస్కృతిలో ఒక భాగం. అక్కడ ప్రజలు టీని నిజంగా నీళ్లలా తాగుతారు. టర్కీ గణాంకాల సం౹ తాజా నివేదిక ప్రకారం.. సగటు టర్కీ పౌరుడు సంవత్సరానికి 3 కిలోల కంటే ఎక్కువ టీ తాగుతాడు. దీంతో టర్కీ ప్రపంచంలోనే ఒక్కొక్కరు అత్యధికంగా టీ తాగే దేశంగా నిలిచింది. అక్కడ ప్రతిరోజూ నీళ్లు తాగినంత సహజంగా టీ తాగుతారు.టర్కీ జీవితంలో టీ ఒక భాగం!టర్కీలో టీని 'చాయ్' అంటారు. ఇది కేవలం వేడి పానీయం కాదు, ప్రతిరోజు ఉదయం మొదలుకొని రాత్రి పడుకునే వరకు ఇది ఒక ముఖ్యమైన భాగం. అక్కడ ఆఫీసుల్లో మీటింగ్స్ జరిగేటప్పుడు, స్నేహితులు కబుర్లు చెప్పుకునేటప్పుడు, బంధువుల కలయికల్లో, షాపుల్లో కస్టమర్‌లతో మాట్లాడేటప్పుడు – ఇలా ప్రతీ చోటా టీ తప్పనిసరి. ఇక్కడ టీని ప్రత్యేకమైన ట్యులిప్ ఆకారపు గ్లాసుల్లో అందిస్తారు.2019 నుండి 2023 మధ్య ప్రతి సంవత్సరం సగటున 5.1శాతం మేర టీ వినియోగం పెరిగింది. 2023 చివరి నాటికి, ఒక్కొక్కరు సగటున 4.6 కిలోల టీ తాగారు. కాఫీ వినియోగం కేవలం 0.9 కిలోలు మాత్రమే ఉంది అంటే, టర్కీలో కాఫీ కన్నా టీకే ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. 2023లో రిటైల్ అమ్మకాల్లో 98.2శాతం ఒక్క బ్లాక్ టీదే (దాదాపు 2.4 లక్షల టన్నులు). మిగిలిన 1.0శాతం హెర్బల్/ఫ్రూట్ టీ, 0.7శాతం గ్రీన్ టీ ఉన్నాయి.బ్లాక్ సీ: టీకి కేరాఫ్ అడ్రస్‌టర్కీలో టీకి కేరాఫ్ అడ్రస్ బ్లాక్ సీ (నల్ల సముద్రం) ప్రాంతం, ముఖ్యంగా రిజ్ అనే ప్రావిన్స్. ఇక్కడి వాతావరణం, నేల టీ సాగుకు చాలా అనుకూలంగా ఉంటాయి. 5వ శతాబ్దంలో సిల్క్ రూట్ ద్వారా ఈ ప్రాంతానికి టీ వచ్చింది. 6వ శతాబ్దానికి ఇది సాధారణ పానీయంగా మారింది. 20వ శతాబ్దం నాటికి టీ మొత్తం టర్కీ ప్రజలను తన అభిమానులుగా చేసుకుంది. ఈ ప్రాంతంలోని కొన్ని గ్రామాల పేర్లలో కూడా 'చాయ్' అనే పదం ఉంది. ఇక్కడ చాలా తరాలు టీ సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నాయి %–% చదువులు, వైద్యం, ఇల్లు అన్నీ ఈ ఆదాయం నుంచే సాగుతాయి.ఆర్థికంగానూ టీదే పైచేయిటర్కీలో టీ అనేది కేవలం రుచి, అలవాటు మాత్రమే కాదు, ఇది వేల కుటుంబాలకు ఆదాయ వనరు. సాగు నుంచి ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వరకు లక్షలాది మంది దీనిపై ఆధారపడి ఉన్నారు. రవాణా, యంత్రాలు, షాపుల వరకు దీనికి పెద్ద నెట్‌వర్క్ ఉంది. ప్రభుత్వం కూడా టీ రైతులకు సబ్సిడీలు, స్థిరమైన ధరలు, సౌకర్యాలను (ఇన్ఫ్రాస్ట్రక్చర్) అందించి మద్దతు ఇస్తుంది. 2023లో టర్కీలో టీ ఉత్పత్తి 1.35 కోట్ల టన్నులకు చేరింది. 2019 నుండి 2023 మధ్య ప్రతి సంవత్సరం సగటున 3.3శాతం చొప్పున ఉత్పత్తి పెరుగుతూ వచ్చింది. మొత్తం 3.43 లక్షల టన్నుల పెరుగుదలను చూపింది. అంతేకాదు, టర్కీ టీ ఎగుమతులు 2019లో 42వేల టన్నుల నుంచి 2023లో 53వేల టన్నులకు పెరిగాయి. ముఖ్యంగా యూరోప్‌లో దీనికి డిమాండ్ వేగంగా పెరిగింది.

## 800 డాలర్ల షేర్స్ ఈరోజు 300 బిలియన్లు లాస్ అయిన రోనాల్డ్ వెయిన్ కథ



**అమెరికా:**ప్రపంచంలోని అత్యంత విలువైన టెక్ దిగ్గజాలలో ఒకటైన ఆపిల్ ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. స్టీవ్ జాబ్స్, స్టీవ్ వోజ్నియాక్ పేర్లు చరిత్రలో నిలిచిపోయాయి. కానీ ఈ విజయం వెనుక పెద్దగా తెలియని, అత్యంత బాధాకరమైన త్యాగం చేసిన మూడో సహ వ్యవస్థాపకుడు రోనాల్డ్ వెయిన్ కథ చాలా మందికి తెలియదు. కేవలం 800 డాలర్లకు తన వాటాను వదులుకున్న ఆయన, ఈరోజు 300 బిలియన్ డాలర్ల విలువైన సంపదను కోల్పోయారు. ఆ ఆసక్తికరమైన కథేంటో చూద్దాం.–ఆపిల్ ఆవిర్భావంఏప్రిల్ 1, 1976న స్టీవ్ జాబ్స్, స్టీవ్ వోజ్నియాక్, , రోనాల్డ్ వెయిన్ కలి౹ అనే పేరుతో ఆపిల్ కంపెనీని స్థాపిం చారు. కేవలం ఇద్దరు యువకుల కలలను నిజం చేయడానికి, వారికి వ్యాపారపరమైన మార్గదర్శకత్వం అవసరమైంది. అక్కడ రంగంలోకి దిగారు రోనాల్డ్ వెయిన్.–రోనాల్డ్ వెయిన్ ఎవరు?1934లో జన్మించిన రోనాల్డ్ వెయిన్, జాబ్స్, వోజ్నియాక్ కంటేసుమారు 21 ఏళ్లు పెద్దవారు. ఆయనకు వ్యాపార అను భవం ఉంది. ఆయనే ఆపిల్ మొదటి లోగోను డిజైన్ చేసింది ఈయనే.యూజర్ మాన్యువల్‌ను రూపొందించారు. అంతేకాదు, కంపెనీ ప్రారంభ భాగస్వామ్య ఒప్పందాన్ని కూడా స్వయంగా రాసింది ఆయనే. ఆపిల్‌లో ఆయనకు 10% వాటా ఉండేది.–ఎందుకు వదులుకున్నారు?ఆపిల్ స్థాపించిన సరిగ్గా 12 రోజులకే రోనాల్డ్ వెయిన్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన 10% వాటాను కేవలం 800 డాలర్లకు విక్రయించారు. భవిష్యత్తులో ఎలాంటి హక్కులు లేకుండా చేయడానికి ఆయనకు అదనంగా 1,500 డాలర్లు చెల్లించారు. ఈ నిర్ణయం వెనుక బలమైన కారణాలున్నాయి. అంతకుముందు ఆయన ఒక వ్యాపారంలో నష్టపోయి, ఆ భయాన్ని ఎదుర్కోలేకపోయారు. జాబ్స్, వోజ్నియాక్ ఎలాంటి ఆస్తులు లేకుండా రిస్క్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ, వెయిన్‌కు ఆస్తులు ఉన్నాయి. కంపెనీ నష్టపోతే, బాధ్యత తన మీదే పడుతుందని ఆయన భయపడ్డారు. భవిష్యత్తులో ఆపిల్ ఎంత పెద్ద విజయం సాధించినా, ఆ నష్టభయాన్ని తీసుకోలేక ఆయన వెనకడుగు వేశారు.– ఈరోజు దాని విలువ ఎంత ఉండేది?రోనాల్డ్ వెయిన్ వదులుకున్న ఆ 10% వాటా విలువ ఈరోజు కనీసం 200 నుంచి 300 బిలియన్ డాలర్లు ఉండేది! ప్రపంచ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన స్టార్టప్ తప్పిదాలలో ఒకటిగా నిలిచింది.డిసెంబర్ 12, 1980న ఆపిల్ తన చేసింది. ఒక్కో షేర్ ధర 22 డాలర్లు. 4.6 మిలియన్ షేర్లను విక్రయించి 100 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. ఆ సమయంలో సుమారు 300 మంది ఉద్యోగులు క్షణాల్లో కోటీశ్వరులు అయ్యారు. రోనాల్డ్ వెయిన్ కనుక తన వాటాను అట్టిపెట్టుకుని ఉంటే, వారిలో మొదటి స్థానంలో ఉండేవాడేమో!రోనాల్డ్ వెయిన్ పేరును ఎక్కువమంది గుర్తుంచుకోకపోవచ్చు. కానీ, ఆయన లేకపోతే ఆపిల్ అనే దిగ్గజం ఈ రూపంలో ఉండేది కాదేమో! కొన్ని నిర్ణ యాలు జీవితాన్ని మార్చివేస్తాయి. 800 డాలర్లకు వదులుకున్న వాటా, వందల బిలియన్ల డాలర్ల విలువ దాటిందంటే, అదృష్టం, దూరదృష్టి ఎంత విలువైనవో చెప్పనక్కర్లేదు.

## అమెరికాలో టోర్నడోల బీభత్సం అతలాకుతలం అవుతున్న ప్రజల జీవితాలు



**అమెరికా:**అమెరికాను టోర్నడోలు అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా టెక్సాస్, ఒక్లహోమా, మిస్సోరి, కాన్సాస్, కెంటకీ రాష్ట్రాలు ఈ విపత్తుతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. గత కొన్ని రోజులుగా వచ్చిన శక్తివంతమైన టోర్నడోలు భారీ విధ్వంసాన్ని సృష్టించాయి. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపో యింది. అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రకృతి విప త్తు ప్రజల జీవితాలను తలకిందులు చేసింది.తాజాగా సోమ వారం (మే 19, 2025) వచ్చిన కనీసం నాలుగు టోర్నడోల ధాటికి టెక్సాస్ నుంచి కెంటకీ వరకు ఉన్న ప్రాంతాలు చిగురుటాకులా వణికిపోయాయి. అనేక భవనాలు నేలమట్ట మయ్యాయి. చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో లక్షలాది మంది ప్రజలు చీకట్లో మగ్గుతున్నారు. సుమారు 1,15,000 మందికి పైగా ప్రజలు విద్యుత్ లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు.ఒక్లహోమా రాష్ట్రంలో ఒక అగ్నిమాపక కేంద్రంతో సహా కనీసం 10 నివాస భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వాటి ఆనవాళ్లు కూడా లేకుండా పోయాయి. కెంటకీ రాష్ట్రం ఈ టోర్నడోల ధాటికి అత్యంత తీవ్రంగా దెబ్బతింది. ముఖ్యంగా కెంటకీలోని లండన్ నగరంలో విమానాశ్రయం కూడా నేరుగా టోర్నడో దాడికి గురైంది. చిన్న విమానాలు దెబ్బతిన్నాయి, వాటి రెక్కలు తెగిపోయాయి. సహాయక చర్యలకు ఈ విమానాశ్రయం ఒక కేంద్రంగా మారింది. ఇక్కడ ఆహారం, నీరు, డైపర్లు వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నారు. లాసన్ కౌంటీలో కూడా భారీ విధ్వంసం జరిగింది.సెయింట్ లూయిస్ (మిస్సోరి) నగరంలో శుక్రవారం (మే 16, 2025) సంభవించిన టోర్నడో కారణంగా కనీసం 5,000 భవనాలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం 1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8,300 కోట్లు) పైగా ఉంటుందని అంచనా. ఈ టోర్నడో దాదాపు 8 మైళ్ల దూరం ప్రయాణించి, గంటకు 150కిమీ వేగంతో గాలులతో, గరిష్టంగా ఒక మైలు వెడల్పుతో విధ్వంసం సృష్టించింది. నగర మేయర్ ఫెడరల్ సహాయం అందడానికి వారాలు పట్టవచ్చని హెచ్చరించారు. రెస్క్యూ బృందాలు ఇంటింటికి తిరిగి నష్టాన్ని అంచనా వేస్తున్నాయి.ఉత్తర టెక్సాస్‌లో భారీ వడగళ్లు బీభత్సం సృష్టించాయి. ఇక్కడ ఏకంగా 11.4 సెం.మీ (సుమారు 4.5 అంగుళాలు) వ్యాసం ఉన్న వడగళ్లు పడ్డాయని వాతావరణ విభాగం ప్రకటించింది. ఈ వడగళ్లు చాలా పెద్దవిగా, ప్రమాదకరంగా ఉన్నాయి. టోర్నడోల ధాటికి పలు జాతీయ రహదారులు కూడా దెబ్బతినడంతో అధికారులు వాహనాలను అనుమతించడం లేదు, దీంతో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.గత కొన్ని రోజుల్లో ఈ విపత్తుల కారణంగా 25 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కెంటకీలోనే 19 మంది మరణించారు. మిస్సోరిలో ఏడుగురు, వర్జీనియాలో రెండు మరణాలు సంభవించాయి. చాలా మంది గాయపడ్డారు, కొందరు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెస్క్యూ ఆపరేషన్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి సహాయక శ్రమిస్తున్నాయి.

## జోహార్ సీఎం చంద్రబాబు జోహార్ లోకేష్ 'గంటా' కొడుకు పరువు తీశాడుగా



**అమరావతి:**టీడీపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మినీ మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విశాఖపట్నంలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు ప్రసంగి స్తుండగా, గంటా రవితేజ సభికుల ముందుకు వచ్చి నినాదాలు చేశారు. ఈ నినాదాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపినప్పటికీ, రవితేజ చేసిన కొన్ని వ్యాఖ్యలు సంచలనంగా మారా యి.కార్యకర్తల్లో జోష్ నింపే ఉద్దేశంతో ఆయన చంద్రబాబు , లోకేష్ పై చేసిన నినాదాలు వైరల్ అయ్యాయి. 'జోహార్ చంద్రబాబు.. జోహార్ లోకేష్' అంటూ రవితేజ నినదించగా, టీడీపీ కార్యకర్తలు కూడా ఆయనతో గొంతు కలిపారు. కొద్దిసేపటి తర్వాత జరిగిన తప్పిదాన్ని కొందరు గుర్తించి, దానిని సరిచేసే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ వీడియోను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. రవితేజ వ్యాఖ్యలపై " బతికునోళ్లకు జోహార్లు ఏంటయ్యా.." అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.– రాబోయే ఎన్నికల్లో రవితేజ బరిలోకి?ప్రస్తుతం భీమిలి ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటారని ప్రచారం జరుగుతోంది. ఆయన రాజకీయ వారసుడిగా కుమా రుడు రవితేజను బరిలోకి దించుతారని తెలుస్తోంది. రవితేజ కూడా టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, రాబోయే రోజుల్లో పార్టీలో కీలకే అవకాశం ఉంది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి :** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిగి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నాక సమావేశంలో పిసిసి పరిశీలకులు వినోద్ కుమార్, రామిశెట్టి, నరేందర్‌తో కలిసి పరిగి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏకమై గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకొని పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. 100% స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్థసారథి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు పరశురాం రెడ్డి, ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షులు లాలూ కృష్ణ,వైస్ చైర్మన్ ఆయుబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, బ్లాక్ వన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సురేఖ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆనందం, చిన్న నరసింహులు, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**



**మహబూబాబాద్ :** మే 22 నుంచి 29 వరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 14 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరుపేదలకు ఒక వరం

**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



**చింతపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం, నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. చింత పల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో బుధవారం ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి పక్కా ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి గూడు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేస్తున్నాం అన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద నెల్వలపల్లి గ్రామపంచాయతీ ఎన్నిక కావడం జరిగిందన్నారు. నెల్వలపల్లి గ్రామానికి 120 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. మొదటి విడతగా 24 ఇళ్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. దశలవారీగా నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు.నిరుపేదలు ఈ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుపేద లందరికి అభివృద్ధి ఫలాలు అందుతాయి అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకొని నాశనం చేశారని ఆయన మండిపడ్డారు. రాబోయే రోజుల్లో దేవరకొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మార్చి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండో సొసైటీల ద్వారా ఇచ్చే దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగపరచుకోవాలి

**డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త**



**ఆమనగల్లు :** సన్న చిన్నకార రైతులకు ఆమనగల్ సింగల్ విండో సొసైటీల ద్వారా ఇచ్చే దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోపరుచు కోవాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కోరారు.బుధవారం ఆమన గల్లు సొసైటీల ద్వారా లోడిగ లక్ష్మయ్య కు ట్రాక్టర్, డైరీలకు కలిపి రూ, 10 లక్షలు అదేవిధంగా డైరీ ఏర్పాటుకు గాను బాలగోని కృష్ణయ్యకు రూ.8 లక్షలను డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, డిసిసిబి బ్యాంకు మేనేజర్ అరుణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ఎకరాకు రూ.4 లక్షల చొప్పున దీర్ఘకాలిక రుణాలు అందివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోపరుచుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ డిసిసిబి బ్యాంక్ మేనేజర్ అరుణ, కిసాన్ మిత్ర డైరెక్టర్ రమేష్, సింగల్ విండో సీఈవో దేవేందర్, మహేష్ రైతులు పాల్గొన్నారు.

# నిందితుడికి జీవిత ఖైదు



**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నాలుగు సంవత్సరాల క్రితం ఘట్కేసర్ మండల్ అంకుషాపూర్ గ్రామంలోని రైల్వే ట్రాక్, యూనిట్ నంబర్ 3, కేఎమ్ స్టోన్ నెం: 218/16-18 సమీపంలో 35-45 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నారు. ఇది కుళ్ళిపోయిన స్థితిలో ముఖం కాలిపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను ఈ ప్రదేశానికి తీసుకువచ్చి చంపారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. పైన పేర్కొన్న ఫిర్యాదు ఆధారంగా అప్పటి ఘట్కేసర్ సిఐ చంద్రబాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. అయితే దర్యాప్తులో భాగంగా మొదటగా చనిపోయిన వ్యక్తి వివరాలు కూర వెంకటమ్మని తెలిసింది.ఆ యొక్క కోణంలో దర్యాప్తును పర్యవేక్షించగా నింది తుడు మైనం రాములు అనే వ్యక్తి ఆమెను హత్యచేసి పైన తెలిపి ప్రదేశంలో వదిలిపెట్టి వెళ్ళాడ ని,ఆతర్వాత నిందితుడు మైనంరాములు వడ్డెర కులస్తుడును అరెస్టుచేసి రిమాండ్‌కు తరలిం చారు. తదనంతరం దర్యాప్తు పూర్తయిన తర్వాత అతనిపై చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ సంవత్సరం బుధవారం అడిషనల్ జిల్లా జడ్జి పూర్వపరాలు పరిశీలించి ఇరువాదనలు విన్న తర్వాత నిందితుడుపై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదీ మరియు రూ 8,000/- జరిమానా విధించడం జరిగింది అని ఘట్కేసర్ సీఐ పరుశురాం తెలియజేశారు.

# ములకలపల్లి కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**హైదరాబాద్ :** ములకలపల్లి కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం లు అన్నారు. బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాము లు సతీమణి ములకలపల్లి కుమారి భౌతిక ఖాయం పై పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ములకలపల్లి రాములు పార్టీ నాయకుడిగా ఎదగడంలో కుమారి పాత్ర మరువలేనిదని అన్నారు. పార్టీ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త రాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓర్పుగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు సహాయ, సహకారాలు అందించారని అన్నారు.ఇంటికి వచ్చే నాయకులకు,కార్యకర్తలను ఆప్యాయతగా పిలుస్తూ వారికి భోజనాలు పెట్టే వారన్నారు. భర్త పార్టీ పనిలో ఉండగా ఆమె కుటుంబ బాధ్యతలు చూస్తూ పిల్లలను పెంచిపోషించిందని అన్నారు. మునగాల మండలంలో శత్రువుల భారీ నుండి పార్టీని, కార్యకర్తలను కాపాడటంలో ములకలపల్లి రాములు ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ములకలపల్లి రాములు కు చేదోడు వాదోడుగా ఉండటమే కాకుండా పార్టీ, ప్రజా సంఘాల కార్యక్రమాల్లో పాల్గొనేదన్నారు. పార్టీ, ప్రజా సంఘాల మహాసభలు జరిగిన సందర్భంగా వాలంటీర్ గా అనేక సేవలు అందించడంలో కుమారి ముందువరుసలో ఉండేది అన్నారు. పార్టీ బాధ్యతలో ఉన్న నాయకులకు కుటుంబ బాధ్యతలు చూసే మహిళలు చాలా బాధాకరమైన అన్నారు. కుమారి మృతి పట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున సంతాపం సానుభూతి తెలిపారు.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో సమావేశాలను కుమారి చాలా ఉత్సాహంగా పాల్గొనేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమంలో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న సందర్భంలో అనేకసార్లు నేను వారి ఇంటికి వెళ్లిన సందర్భంలో చాలా ఆప్యాయతతో పలకరించి కలగొలుపుగా ఉండేది అన్నారు. రాములుకు అండదండలుగా ఉండే కుమారి మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ అంతిమ యాత్రలో సిపిఎం సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు,డిజి నరసింహారావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మి,బండారు రవికుమార్ ఎండి జహంగీర్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు, ఆర్ వెంకట రాములు,ప్రసాద్,నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ, డబ్బికారు మల్లేష్ సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ భువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు,కోట గోపి, మట్టిపల్లి సైదులు చెరుకు ఏకలక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పన పద్మ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి సొంతిల్లు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాకారం

**అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు -- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**, ఆమనగల్లు:** పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీలో దాదాపు 350 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించారు. మొదటగా ఆమనగల్లు మున్సిపాలిటీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు సంకటోని పల్లిలో జై భీమ్ జై బాపు జై సంహిధాన్ ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకుంటుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇటీవలే ప్రారంభించిన సన్న బియ్యం వంటి పథకాలతో ప్రజల అభిమానాలను చురగొంటున్నామని, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా విడుదల చేస్తామని తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇందిర ఇండ్లు మంజూరయ్యాయని అర్హులైన వారికి తప్పకుండా ఇండ్లు ఇస్తామని తెలిపారు.

# బసవేశ్వర విగ్రహావిష్కరణకు తరలిరావాలి



**సిద్దిపేట :** ఈనెల 23తేదీన సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో నిర్వహించే విశ్వగురువు మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని బలిజ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నరుకుల శివప్ప కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భద్రప్పతో కలిసి మాట్లాడారు. జహీరాబాద్‌లోని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా తరుపున పెద్దఎత్తున వీరశైవ లింగ బలిజ సభ్యులు, ప్రజలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పెన గౌరీశంకర్, ఆకుల ప్రశాంత్, శివకుమార్, మల్లేశం, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజశేఖర్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరాలయ అభివృద్ధికి కాంగ్రెస్ కృషి



**సిద్దిపేట :** శ్రీవేంకటేశ్వర్ల స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ నియోజ కవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు.జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ స్వర్ణోత్సవాల్లో పూజల పాల్గొని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అంతకముందు ఆలయ పూజరులు, పాలకమండలి సభ్యులు హరికృష్ణకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కృషితో ఆలయ ధ్యాన మందిరానికి రూ.25లక్షలు, అన్నదాన సత్రానికి రూ.35లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారు. ఉత్సవాలకు త్రిదండి చిన్నజీయర్ స్వామి హాజరై భక్తులకు అనుగ్రహ ప్రవచనాలివ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, కాలీముద్దీన్, బొమ్మల యాదగిరి, టీపీసీసీ యూత్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ, డీసీసీ మహిళా అధ్యక్షుడు ముద్దం లక్ష్మి, కొత్త మహిపాల్‌రెడ్డి, మహేందర్, ఆలయ పాలక కమిటీ సభ్యులు పూజల బాలకృష్ణ, పాణ్యల మనోహర్‌రెడ్డి, సంతోషి, దాస శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఉప్పెరెట్ల సంతోష, వాహబ్, అజ్మత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం దైనందిక జీవితంలో తప్పనిసరి



**సిద్దిపేట :** మానవ దైనందిక జీవితంలో వ్యాయామం తప్పనిసరని జిల్లా కలెక్టర్ మను చౌదరి, సీపీ అనురాధ అన్నారు. జులై 27న సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాయక సాగర్‌పై నిర్వహించే హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ వారు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం, రన్నింగ్ చేయాలన్నారు. ఇప్పటికే హాఫ్ మారథాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు, వ్యాయామాలు చేస్తున్నవారు రన్‌లో పాల్గొనాలని చెప్పారు. గ్రామీణ క్రీడాకారులకు ఇది గొప్ప అవకాశమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు, సభ్యుడు హరికృష్ణ, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, రమేశ్, లింగారెడ్డి, శ్రావణ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, కృష్ణారెడ్డి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

# వెల్లంకిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**రామన్నపేట:** భారత రాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పున్న నర్సింహ, మాజీ ఎంపిటిసి శేఖర్ గౌడ్, కొంగరి జానయ్య, గంజి భాస్కర్, పోచబోయిన పరమేశ, పున్న దామోదర్, పర్నె వెంకట్ రెడ్డి, మిర్యాల నరేష్, వెంకట్ అరవింద్, ప్రవీణ్, తాటిపాముల కిరణ్, రుద్ర వెంకటేష్, నకరికంటి నరేశ్, రావిటి రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ బాటలో నడుస్తాం



**సిద్దిపేట :** దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశలను కొనసాగిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పొన్నాల వద్దనున్న ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఆర్థిక సంస్కరణలు తెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కుతుందన్నారు.గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల కుటుంబమని కొనియాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీజేపీ అవినీతిని బట్టబయలు చేస్తామన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, గ్యాదరి మధు, కలీముద్దీన్, పూజల గోపి, మార్క సతీష్ గౌడ్, దాస్ అంజయ్య, వహాబ్, మెరుగు రాజు, చండి శ్రీనివాస్, కవిత, మార్క పద్మ, రజిని, సన, సాయిప్రతాప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని తొందరగా ఎత్తాలి



**సిద్దిపేట :** అకాల వర్షాలకు వరిధాన్యం తడిసే ప్రమాదముందని హమా లీలు వెంటవెంట నే ధాన్యాన్ని ఎత్తాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలోని ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని తడిచిన ధాన్యాన్ని వెంటనే లోడ్ చేయించి మిల్లులకు పంపించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగించొద్దని నిర్వాహకులు సూచించారు. వర్షాలు కురుస్తున్నందున ఆలస్యం చేయకుండా లోడింగ్ చేయాలన్నారు. ఆకస్మికంగా వచ్చే వర్షాల నుంచి ధాన్యం తడవకుండా కవర్లతో కప్పాలన్నారు. ఒకవేళ తడిచినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. అనంతరం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి.. సుమారు 30ఎకరాల్లో వరిధాన్యాన్ని లాభదాయంగా పండించిన జాలిగామ గ్రామానికి చెందిన రైతు సుధాకర్ కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు. కలెక్టర్ వెంట డీఎం సివిల్ సప్లై ప్రవీణ్, స్థానిక తహశీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు తదితరులున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేట:** బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ సోదరి వివాహము అమ్మనబోలు గ్రామం సమ్మక్క సారక్క ఫంక్షన్ హాలులో జరగగా, ఆ వివాహమునకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, నాయకులు ఆవుల నరేందర్, బొల్లం సతీష్, జెట్టి శివప్రసాద్, చిన్నపాక రమేష్, వల్లమళ్ల సూర్యప్రకాష్, నల్ల సైదులు, మేడి రాజు, నోముల తరుణ్, కొండగడప చింటూ, సింగనబోయిన దశరథ, కర్రె శీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రిన్సిపాల్ జయశ్రీ**



**ఇనుగుర్తి:** ప్రభుత్వ చొరవతో నిరుద్యోగులకు యు.ఎన్.ఎక్స్.టి సంస్థ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ నైపుణ్యం పై 30 రోజులపాటు ఇచ్చే నైపుణ్య శిక్షణను సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పూర్వ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ 2017 సం.లో లో పూర్తిచేసి నిరుద్యోగులుగా ఉన్న 18 నుంచి 25 సం.ల వయసు గల వారు శిక్షణ కోసం అర్హులని తెలిపారు. ఈనెల 30 లోపు తమ వివరాలను 90000 56049 మొబైల్ నెం. కు అందజేయాలని పేర్కొన్నారు. తమ కళాశాలలో ప్రవేశాలకు నేటి వరకు ప్రభుత్వం గడువు పెంచిందని తెలిపారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానానికి రూ.1 లక్ష విరాళం

**విశాఖపట్నం దంపతుల ఉదారత**



**భద్రాచలం :** భద్రా చలం సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహించ బడు తున్న అన్నదాన సేవా కార్యక్రమానికి విశాఖపట్నం వాసులు గుబ్బల సురేంద్రనాథ్, గుబ్బల అనురాధ దంపతులు రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. విజేత సూపర్ మార్కెట్ రోడ్ ప్రాంతానికి చెందిన వీరు, స్వామివారి పట్ల గల అపార భక్తి, నమ్మకంతో తమ సంపాదనలో భాగంగా ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, "భక్తజనాలకు అన్నదాన సేవ అనేది పవిత్రమైన కార్యం. స్వామివారి ఆశీస్సులతో మా కుటుంబం సుఖసంతానాలతో వృద్ధించు కోవాలనే మనసుతో ఈ విరాళాన్ని సమర్పిస్తున్నాం," అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి దాతల విరాళాలు ఎంతో కొద్దిలో కాకుండా,ఆలయ సేవా కార్యక్రమాలకు స్థిరబలం అందజేస్తాయని దేవస్థానం వర్గాలు పేర్కొన్నాయి.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా రామన్న పేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళు లర్పించినారు. అలాగే స్థానిక రామన్నపేట ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాసర్, మాజీ ఎంపిటిసి వనం హర్షిని చంద్రశేఖర్, మహమ్మద్ రేహాన్, కొత్తపల్లి అబ్రహం కుమార్, మేడి శంకరయ్య, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అకరం, కేశవ్ దాస్, వెంకటేశం, వనం నరసింహ, కోట సుధాకర్, పున్న అమరేందర్, గురుకు శివ, బొడ్డు శంకరయ్య, గొలుసుల ప్రసాద్, లెక్కల ప్రవీణ్, అనంత కుమార్, కేశవ దాసు, ఉదయ్, గోవర్ధన్, లింగస్వామి, నజీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి నివాళి



**, హైదరాబాద్ :** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాదులో ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశ రూపకల్పనకు రాజీవ్ గాంధీ చేసిన కృషిని, ఆయన విజినరీ లీడర్‌షిప్‌ను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు.

## రాజీవ్ గాంధీ కి నివాళి



**హైదరాబాద్ :** స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాదు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి హనుమంత రావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మహేష్ కుమార్ గౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, సంగి శెట్టి జగదీష్ తదితరులు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ




**మహేశ్వరం:** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 43 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మా గవర్నమెంట్ ఏర్పడ్డ 100 రోజుల్లోనే ఇస్తామన్న తులం బంగారం, మహిళలకు 2 వేల 500, కచ్చితంగా ఇవ్వాల్సిందే అన్నారు. అలాగే కేసీఆర్ కిట్టు తరహా కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చెక్కులు అందుకున్న సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యుల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం నరసింహస్వామి**



**మహబూబాబాద్ :** 2024- 25 సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో చదువుతున్న ఎస్సీ /ఎస్టీ/ బీసీ/ ఓసి/ఈ బి సి విద్యార్థులు పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఆఖరి తేదీ 31. 05.2025 ఉన్నందున www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# మండలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..

**చింతపల్లి :** చింతపల్లి మండల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పని చేస్తున్నామన్నమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని తీదేడు, నెల్వలపల్లి, ఉప్పరపల్లి, తిర్మలాపూర్ గ్రామాలలో 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, సకాలంలో రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెండింగులో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే తండాల్లో, గూడెంలో, మారుమూల పల్లెల్లో ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు.



నెల్వలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముచ్చటించి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత పాలకులు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లాంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. గూడు లేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అనంతరం మండలంలోని పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బివిపి ఆల్బం ఆవిష్కరణ



**మహబూబాబాద్ :** భారత్ వికాస్ పరిషత్, వరంగల్ శాఖ వారిచే రూపొందించిన ' కీ అచీవ్మెంట్స్ 'అనే అల్బంను బివిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వివి నాగేందర్ ఆవిష్కరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన బివిపి మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆల్బం ఆవిష్కరణ అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేందర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం 2024-25 లో వరంగల్ శాఖ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమంలు నిర్వహించటమే గాక , వాటి వివరణలతో పాటు ఫోటోలను సైతం ఆల్బంలో రూపొందించిన బివిపి వరంగల్ శాఖ బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బివిపి వరంగల్ శాఖ జిల్లా కార్యదర్శి కే సత్యనారాయణ, మహబూబాబాద్ శాఖ ఉపాధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, అమీరా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన



**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 4వ రోజు బుధవారం వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారు జామునే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. స్వామి వారికి 11 పర్యాయాలు వేద పండితులు సామూహిక శ్రీరామ సహస్ర నామాలు పటిస్తూ లక్ష తమలపాకులతో స్వామికి పూజలు నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా గురువారం 5వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున 3 గంటల నుండి భానుపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమత్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారి కి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.తదుపరి ఆరగింపు, మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు, ధరూరి సంతోష్ కుమార్ ఆచార్యులు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తౌనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, శ్రీరంగం రాము, కొత్త రజిని, పబ్బా ప్రమీల, నోముల విమల, కక్కిరేణి పద్మ, పబ్బా జయప్రద, పోతుగంటి సునీత, పబ్బా సంధ్య, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మరో అవినీతి తిమింగళం

**లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జీపీ కార్యదర్శి**



**, నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం గొట్టు ముక్కల పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి గంగామోహన్ ఓ ఇంటి నిర్మాణం కోసం రూ. 18 వేయిలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో దరఖాస్తు దారుడు ఏసీబీని ఆశ్రయించాడు. బుధవారం రూ. 18,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**సూర్యాపేట:** లయన్స్ క్లబ్ అఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారు బాలెంల గ్రామంలో బుధవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో 7 మంది ని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, ఆర్గనైసింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, ట్రెసరర్ చిలుముల శ్రీనివాస రెడ్డి, మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, డాక్టర్ క్రాంతి,విజన్ టెక్నాషియన్ బంగారు స్వాతి, క్యాంపు ఇంచార్జి వీరంద్ర చారీ పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయులకు శిక్షణ

**సెంటర్ ఇన్చార్జిలు కాలేరు యాదగిరి, జంగా రూపారాణి**



**కేసముద్రం :** విద్యలో నాణ్యత పెంచి అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులకు సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయు లకు శిక్షణ కార్యక్రమం జరుగుతు న్నట్లు శిక్షణ కేంద్రం ఇన్చార్జులు కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి, ఇనుగుర్తి ఎంఈఓ జంగా రూపా రాణి అన్నారు. ఎఫ్ఎల్ఎన్ ఐదు రోజుల శిక్షణలో భాగంగా బుధవారం రెండో రోజు ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో వారు మాట్లాడారు. ఇందులో భాగంగా డిఆర్పి కందగట్ల రాకేష్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించారు. తెలుగు ఎంఆర్పిలు గనె యాదగిరి, ఏదునూరి అశోక్, బోరిగం రాములు తెలుగు బోధనా విధానాలు, మౌలిక సామర్థ్యాలు, ధ్వని, అక్షర గుర్తింపు, పఠనం, లేఖనం, మూల్యాంకన, సంసిద్ధత, ప్రగతి నమోదుపై శిక్షణ ఇచ్చారు. ఆంగ్లం ఎమ్మార్పీలు వెన్నం భాస్కర్, సత్యనారాయణ టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్, లిజనింగ్ కాంప్రహెన్షన్, వెకాబులరీ, ఫ్లెమింగ్ క?స్షన్స్ మొదలగు అంశాలు, గణితంలో ఎమ్మార్పీలు వెలమల భాస్కరరావు, మేకల సురేష్ నాయుడు సూరం భాస్కర్ రెడ్డి గణిత భావనలు, సంఖ్యా భావన, కూడికలు తీసివేతలు, గుణకార, భాగహార సాధన పద్ధతులు, డిజిటల్ లిటరసీ, ఏఐ, ఈవీఎస్‌లో ఎమ్మార్పీలు జి మోహన్ కృష్ణ, జి కృష్ణ ఈవీఎస్ స్వభావం, లక్ష్యాలు, ఈవిఎస్ తరగతి సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు, బోధన ప్రణాళికలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, సీఓ వెన్ను బిక్షపతి, సిఆర్పిలు చీర మురళి, ఇసంపల్లి ఉదయ్, ధారావత్ రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విప్లవం రాజీవ్ తోనే ఆరంభం



**నెల్లికుదురు:** దేశంలో సాంకేతిక విప్లవానికి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్చు వెంకటేశ్వర్లు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గెస్ట్ హౌస్‌లో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దీనికి హాజరై వారు మాట్లాడుతూ.. భారత్ శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతూ ఆర్థిక శక్తిగా ఎదగడానికి ముందుచూపుతో రాజీవ్ గాంధీ వ్యవహరించారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గొల్లెపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా మండల గ్రామ పార్టీ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, బెల్లి నరసయ్య, మట్ట వెంకటరెడ్డి, జెల్ల సోమయ్య, జిలకర యాదాద్రి, పట్నం శెట్టి నాగరాజు, బొల్లెపల్లి సతీష్ గౌడ్, దండెంపల్లి సైదులు, రత్నపురపు యాకయ్య, కిషన్, దేగల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ :** దేవరుప్పుల మండలం, దుబ్బతండాలో సురేష్-నిఖిత వివాహ మహోత్స వంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, NSUI మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, నాయకులు ఒడపెల్లి రవి, రాంచంద్రునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనును పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**డిండి :** డిండి మండలం పట్టణం అధ్యక్షులు గీరమోని శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవలే హైదరాబాద్‌లో చికిత్స పొంది తమ నివాసం డిండి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ డిండి పట్టణ అద్యక్షులు గిరమోని శ్రీనును బీఆర్ఎస్ దేవరకొండ ఎస్ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పీర్ మొహమ్మద్, బీఆర్ఎస్ పార్టి యువజన డిండి పట్టణ అధ్యకులు రషీద్, సురేష్, భాసిత్, రామస్వామి, జంగీర్ బాబా, కరుణాకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల.జనార్ధన్ నాయుడు కు సముచిత సత్కారం

**పడమటినాయుడుపల్లి గ్రామ టిడిపి నాయకులు.**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యు లు ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అరికట్ల.జనార్ధన్ నాయుడు ను టీడీపీ అధిష్టానం నిర్ణయించడంతో బుధవారం పడమటి నాయుడు పల్లి టిడిపి నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల.జనార్ధన్ నాయుడు స్వగృహంలో ఆయనకు పడచల శ్రీనివాసులు యాదవ్,మన్నే కొండారెడ్డి, వనం పెంచలయ్య,, మేకల శేఖర్ పూల మాల వేసి దుస్సాలువతో సముచితరీతిలో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావం. అధినేత చంద్రబాబు నాయుడుమాటను జవదాటని నైజం. అన్నింటికి మించి తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో వున్నప్పుడు మర్రిపాడు సారధ్య బాధ్యతలను భుజానికెత్తుకుని కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపి, క్రమశిక్షణగల నాయకుడిగా మండలంలో గుర్తింపు పొందిన అరికట్ల జనార్ధన్ నాయుడు ఇంకా ఉన్న త పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ మినీ మహానాడు ను జయప్రదం చేయండి

**ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ అరికట్లజనార్ధన్ నాయుడు**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో నేడు మినీ మహానాడు ఏఎంసీ సమదాయంలో నిర్వహించబడునని.. ఈ కార్యక్రమానికి మర్రిపాడు మండల పరిధిలోని బూత్ స్థాయి, యూనిట్ స్థాయి, క్లస్టర్ స్థాయి,కన్వీనర్లు, కో-కన్వీనర్లు,కుటుంబ సాధికార సారథులు, గ్రామ, వార్డు, మండల స్థాయి కార్యవర్గం, తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యులు హాజరు అవ్వాలని అదేవిధంగా పాల్గొనేవారు పసుపు రంగు షర్టు ధరించి తప్పనిసరిగా 2024%-%26 టీడీపీ సభ్యత్వ గుర్తింపు కార్డు తీసుకుని రావాలని ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

# నేడు సబ్బవరం లో ప్రజాదర్బార్



**పెందుర్తి::**పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం జనసేనపార్టీ కార్యాలయంలో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజాసమస్యల పరిస్కారానికై ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తెలిపారు, నియోజకవర్గానికి చెందిన పెందుర్తి, సబ్బవరం,పరవాడ,పెదగంట్యాడ,మండలాల ప్రజాసమస్యలకు సంబందించి వినతి పత్రాలను, పిర్యాదులు స్వీకరించి సంబందిత అధికారులతొ చర్చించి త్వరితగతిన పరిస్కరించడం జరుగుతుంది అని కావున ప్రజలు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



**విశాఖ బ్యూరో::** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల మేరకు 2025 జూన్ 21వ తేదీన విశాఖ నగరం వేదికగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు యోగాంధ్ర 2025 పేరున మే 21 నుండి 2025 జూన్ 21వ తేదీ వరకు విశాఖ నగరంలో యోగా కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో 2025 మే 21వ తేదీ బుధవారం ఆర్కే బీచ్ సమీపంలో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల బహిరంగ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి,ఈ కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని ప్రభుత్వ విప్ ,విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పీజీవిఆర్ నాయుడు, మండలి శాసనసభ్యులు వేపాడ చిరంజీవిరావు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్, చైర్మన్ యోగాంధ్ర 20 25 ఎమ్ ఎన్ . హరేంధిర ప్రసాద్,విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి, ఇతర జిల్లా అధికారులతో కలిసి మేయర్ యోగా క్రియలను చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు..



**భీమవరం :**వీరవాసరం మండలం నవుదూరు, అండలూరు, రాయకుదురు గ్రామంలో బుధవారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పలువురిని పరామర్శించారు. నవుదూరు పుప్పాల సురేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండలూరు అందే కిషోర్ వారి కుటుంబ సభ్యులను, రాయకుదురులోని బొక్క శ్రీనివాస్ కుటుంబ సభ్యులను, తోట సుబ్బారావు కుటుంబ సభ్యులను, కోడి బలరామూర్తి కుటుంబ సభ్యులను, బొక్కా పద్మ, వంగా వెంకట రామా రావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అంజిబాబు పరామర్శించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కే ఆర్ లో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ప్రవేశ పరీక్ష.....

**,భీమవరం:** భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ ఈ ఏపీ సెట్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షలు నిర్వహణ కోఆర్డినేటర్, టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి చెప్పారు. ఉదయం షిఫ్ట్ లో 170 మందికి గాను ఆరుగురు గైర్హాజర్ అయ్యారు. రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 170 మంది గాను 165 మంది హాజరై ఐదు మంది మాత్రమే గైర్హాజర య్యారని డాక్టర్ గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. ఈ నెల 27వ తేదీ వరకు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.

# సమర్ధవంతమైన నాయకునికి సముచిత స్థానం కల్పించడం శుభపరిణామం

**మండల టీడీపీ కార్యకర్తలు, నాయకులు,ప్రజానికం మరియు అభిమానులు**

**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** ఒక వ్యక్తి యొక్క నడవడికను బట్టి తాను చేసే సేవలను బట్టి ఆయన యొక్క అర్హతను బట్టి పదవులు వరించడం అతి తక్కువ మందికి మాత్రమే చూస్తూ ఉంటాం.. అందులో ఒకరు మర్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు అని చెప్పుకోవడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. నందమూరి తారక రామారావు యొక్క ప్రజాసేవ దృక్పథాన్ని ఆయన యొక్క అడుగుజాడలను ఆచరిస్తూ పార్టీ సిద్ధాంతాలను ముందుకు నడిపే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క నడవడికను మెచ్చి తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తలా తన రాజకీయ ప్రస్థానం మొదలై నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతూ మండల పార్టీ పగ్గాలను చేతపట్టి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా.. సమస్యలకు అదరక బెదరక కఠోర సంకల్పంతో పార్టీని ముందుకు నడిపిం చుకుంటూ.. కార్యకర్తలు నాయకులు అందర్నీ కలుపుకుపోతూ పార్టీని మండల స్థాయిగా బలపరిచి ఇటీవల జరిగిన ఎన్నికలలో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి యొక్క గెలుపుకు ప్రముఖ పాత్ర పోషించి తమ సత్తా చాటి చూపారు.. అంతటి సమర్ధవంతమైన నాయకుడికి సమర్థత స్థానం కల్పించే దిశగా ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ పదవిని కైవసం చేయడం శుభ పరిణామ మని..ముమ్ముందు పార్టీ యొక్క మనుగడను జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగే దిశగా ఆయన యొక్క ఆలోచన వైఖరి మెరుగుపరచుకునేందుకు ఇది ఒక చక్కటి అవకాశం అని మండల ప్రజానికం ఆయన యొక్క అభిమానులు ఆయనకు అభినందనల వర్షం



కురిపిస్తున్నారు.

# కే.ఈ.చిన్నయ్యపాలెం గ్రామంలో ప్రజా దర్బార్ కు విశేష స్పందన......

**కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ప్రభుత్వ విఫ్ యనమల దివ్యపై నమ్మకం,ఏళ్ళ తరబడి మూలుగుతున్న సమస్య ఆమె చెవిన వేస్తే ఇట్టే పరిష్కారం అవుతుందన్న బలమైన నమ్మకం.అందుకే జోరున కురుస్తున్న జడివానలో తడిసిముద్దైనా జననేత్రి యనమల దివ్య ప్రజా దర్బార్ కు తరలివచ్చారూ కోటనందూరు మండలం కేఈ చిన్నయ్య పాలెం ప్రజలు.ఇవాళ మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్ అధ్యక్షతన కేఈ చిన్నయ్య పాలెంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజా దర్బార్ కు హాజరైయ్యారు. జోరు వానలో సైతం ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది.ప్రజల సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సంబందిత అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సీనియర్ నాయకులతో పాటు మండల నాయకులు పెంటకోట భాస్కర్, గొర్లి అచ్చియ్య నాయుడు, దంతులూరి చిరంజీవి రాజు, వెలగా వెంకట కృష్ణారావు,పెనుమచ్చ నాగేశ్వరరావు,పోతల సూరిబాబు,ఎర్రా చినసత్యనారాయణ, షేక్ జానీ, అంకంరెడ్డి బుల్లి బాబు,రుత్తల సత్యసీతయ్య, చిటికెల సత్య నారాయణ, బోడపాటి సత్యనారాయణ,బైలపూడి శ్రీరామ్మూర్తి, కొండయ్య, బాపిరాజు,గాది రాము తదితరులు పాల్గొన్నారు.


## సమాజంలో ఉన్న?
# అతి పెద్ద దుర్మార్గాల్లో ఉగ్రవాదం ఒకటి....

**భీమవరం :** సమాజంలో ఉన్న అతి పెద్ద దుర్మార్గాల్లో ఉగ్రవాదం ఒకటి అని, ఉగ్రవాదానికి కులం మతం లేదని, ఇది సమాజం నుండి శాశ్వతంగా నిర్మూలించాల్సిన ముప్పు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జిల్లా పెన్షనర్లు అసోసియేషన్ కార్యదర్శి సీతారామరాజు అన్నారు. బుధవారం క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన వీర సైనికులు, భద్రతా సిబ్బందితో సహా దాడులలో మరణించిన వారందరికీ నివాళులర్పిస్తున్నామని, బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలియజేయడానికి మన సాయుధ దళాలు భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తించడానికి ఇది ఒక రోజు అని అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, మాజీ కౌన్సిలర్ మైలబత్తుల ఐజాక్ బాబు, ఎస్ కె చాన్ భాషా మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదాన్ని అరికట్టేం దుకు భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం టోందని,1991 మే 21న తమిళనాడు రాష్ట్రం లోని పెరంబదూర్ ఎన్నికల ప్రచారంలో ఎల్ టిటిఇ తీవ్రవాదులు జరిపిన దాడిలో రాజీవ్ గాంధీ మరణించారని, తీవ్రవాద చర్యలు రూపు మాపి, దేశ ప్రజలు సహజీవనంతో మెలగాలన్నది ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్ర మంలో కె చంద్రరావు, ఎస్ సత్యనారాయణ రాజు, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు, సూర్య నారా యణ, దూలం నాగేశ్వరరావు, అడవి సురేష్, యింటి సత్యనారాయణ, కొండ్రు

# యోగా ఆరోగ్యవంతమైన నవసమాజ నిర్మాణానికి దోహదపడుతుంది....

**ప్రతి ఒక్కరూ యోగాకు కొంత సమయం కేటాయించాలి....**
**జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ...**

**భీమవరం:** బుధవారం భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆడిటోరియంలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "యోగాంధ్ర-2025" అనే పేరుతో రాష్ట్రవ్యాప్త యోగా ప్రచారాన్ని ప్రారంభించిందని దీనిలో భాగంగా యోగ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈ మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు జరిగే యోగాంధ్ర-2025 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా అందరితో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామస్థాయి లో యోగపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగ ఒక ఆధ్యాత్మిక సాధన అని, ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించ డానికి సహాయ పడుతుం దన్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజ నాలు కలుగుతాయని




యోగా అభ్యాసనపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కోవాలని కోరారు. యోగాతో శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని అందరిలో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గిస్తుం దన్నారు. క్రమంతప్పకుండా యోగా సాధన చేసి ఆరోగ్యమైన, ఆనందకరమైన జీవితాన్ని పొందాలని అన్నారు. యోగాకు భారత ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా విశిష్టమైన స్థానాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ రోజుల్లో పిల్లల నుండి పెద్దవారు వరకు అనేక రకముల ఒత్తిడిలకు గురి అవుతున్నారని దీని నుండి మనం మనల్ని కాపాడు కోవాలంటే యోగాను ప్రతి ఒక్కరూ రోజువారి చర్యలో భాగంగా ఆచరించాలన్నారు. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదని ఇది నిరంతరం ప్రక్రియ అని ప్రతి ఒక్కరూ యోగాకు రోజులో కొంత సమయం కేటాయించాలని మన ఆరోగ్యానికి మనమే అత్యంత బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.ఈ సందర్భంగా ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు, చిక్కాల అంబికలు ఈ యోగా కార్యక్ర మానికి విచ్చేసిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి వివిధ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానంపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డియల్డివో వై.దోసిరెడ్డి , డిఇవో ఇ.నారాయణ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కాస్మోపాలిటన్ క్లబ్ ప్రతినిధులు, మహిళలు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పకృతి సేద్యం రైతులకు ఆదాయం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదం


**తక్కువ ఖర్చుతో రైతులకు లాభసాటి వ్యవసాయాన్ని అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...**
**గిట్టుబాటు ధర పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి....**
**గ్రామ, వార్డు సచివాలయాలు ప్రజలకు మంచి సేవలు అందించాలి.....**
**రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్.. ...**





**,ఉండి:**పచ్చని పశ్చిమ గోదావరి జిల్లా ధాన్యాగారానికి, అన్నదానాలకు, ప్రేమా ఆప్యాయతలకు పుట్టినిల్లు అని జిల్లా పర్యటన గొప్ప అనుభూతిని కలిగించిందని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజ య్ జైన్ అన్నారు.బుధవారం ఉండి మండలం మహాదేవ పట్నం గ్రామ సచివాలయాన్ని, మహాదేవపట్నం ఆర్.ఎస్.కె ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. మహదేవపట్నంలో ఎన్టీఆర్ నగర్ లబ్ధిదారు కమ్మకట్ల కమలమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్.ఆర్.పి అగ్రహారం ప్రకృతి సేద్యం వ్యవసాయ ఉత్పత్తుల ఫోటో ఫ్లెక్సీ ప్రదర్శన తిలకించి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి పలు విషయాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ రైతులకు మేలైన లాభసాటి వరి వంగడాలను అందించడంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. పరిశోధ నలను విస్తృతం చేసి రైతుల కు మేలైన వరి, ఫ్లోరికల్చర్, హార్టికల్చర్ వంగడాలను అందించాలని అన్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా పంట పొలాల్లో, ఉద్యానవన తోటల్లో నీళ్ళు నిలబడి పోవడం జరిగిందని, నీళ్ల తొలగిన అనంతరం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే మిల్లెట్ ల సాగు, అంతర పంటల సాగుపై రైతులలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కిచెన్ గార్డెన్స్, టెర్రస్ గార్డెన్స్ కు అనువైన మొక్కలను అందించాలన్నారు. పంటల సాగులో డ్రోన్ల వినియోగం పెరగాలని, పురుగుమందులు వాడకాన్ని బాగా తగ్గించాలన్నారు. డ్రోన్ లు తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో స్ప్రేయింగు చేయడంతో పాటు, పురుగు మందులు కూడా ఆదా అవు తాయని తెలిపారు. డ్రోన్ల వినియోగంపై రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ఎన్ ఆర్ పి అగ్రహారం, పెదపుల్లేరు గ్రామాలలో సేంద్రియ వ్యవసాయం ద్వారా నవధా న్యాలు, కూరగాయలను పండించుట శుభ పరిణామం అన్నారు. భీమవరం కలెక్టరు కార్యాలయంలో ప్రతి సోమవారం సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన నవధాన్యాలు, విత్తనాలు, కూరగాయలు అమ్ముకుంటున్నామని రైతులు చెప్పటం నాకు ఎంతో సంతో షం కలిగించిందన్నారు. దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ లో రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చాలా బాగున్నదని అన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అయిన 24 గంటల వ్యవధిలో బ్యాంకులు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. గోనె సంచులు సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు లేవని ఇంత త్వరగా డబ్బులు ఎకౌంట్లో జమ కావడం ఇంతకు ముందు ఎన్నడూలేదని అన్నారు. సకాలంలో డబ్బులు పడితే రైతులకు ఆర్థిక భారం కూడా పడదని, లేకపోతే గతంలో డబ్బులు పడేలోపు వడ్డీకి తెచ్చుకునే పరిస్థితి ఉండేదని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలు సిబ్బంది ప్రజలకు అందుబాటు లో ఉంటూ మంచి సేవలు అందించి ప్రజలు మన్ననలు పొందాలన్నారు. వాట్సప్ గవర్నర్స్ పై విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ, కుటుంబ సభ్యులు చేర్పులు, తొలగింపు, ఆధార్ నమోదు, తదితర విషయాలలో ప్రజలకు ఇబ్బందులు పెట్టకుండా నాణ్యమైన సేవలు అందించాలని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, జిల్లా టూరిజం అధికారి ఏ.వి. అప్పారావు, ఇంచార్జి హౌసింగు పిడి జి.పిచ్చియ్య, డియల్డివో వై.దోసిరెడ్డి, గృహ నిర్మాణశాఖ ఇఇ బి.వెంకటరమణ, డిపియం నూకరాజు, వ్యవసాయ శాఖ ఎడిఏ శ్రీనివాసరావు, మండల వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, సేంద్రియ వ్యవసాయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily




# సత్యాగ్రహి ఆగిపోవడానికి పలు కారణాలు

**• నిర్మాత ఎఎం రత్నం వెల్లడి**

ప్రస్తుతం పవన్ కల్యాణ్ లైనప్ లో 'ఓజీ', 'ఉస్తాద్ భగత్ సింగ్' లతో పాటు, 'హరిహర వీరమల్లు' సినిమాలున్నాయి. ఇందులో జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుంది. కాగా పార్ట్-1 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ థర్డ్ సింగిల్ అసుర హననం లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఒక యోధుడు పైకి వస్తాడు. ఒక వారసత్వం ప్రారంభమవుతుంది. ధర్మం కోసం యుద్ధం ప్రారంభం కానుంది.. అంటూ విడుదల చేసిన ఈ పాట గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఇందులో భాగంగా ఈ మూవీ నిర్మాత ఏఎమ్ రత్నం మాట్లాడుతూ.. గతంలో పవన్ తో అనుకున్న'సత్యాగ్రహి' సినిమా ఆగిపోవడానికి గల కారణం తెలిపారు. పవన్ కళ్యాన్ కెరీర్ లో చాలా సినిమాలు సెట్స్ మీదకు వెళ్లి ఆగిపోయాయి. అందులో 'సత్యాగ్రహి' కూడా ఒకటి. ఏఎమ్ రత్నం నిర్మాణ సారధ్యంలో ఘనంగా ఈ సినిమా ప్రారంభమైనప్పటి ఏమైందో తెలియదు కానీ అనూహ్యంగా సినిమా ఆగిపోయింది. ఆ తర్వాత మళ్లీ అదే ఏఎమ్ రత్నం తో పవన్ 'బంగారం' సినిమా తీశాడు. అయితే తాజాగా 'హరిహర వీరమల్లు' పాట రిలీజ్ ఈవెంట్ లో ఏఎమ్ రత్నం మాట్లాడుతూ 'నిజానికి సత్యాగ్రహి సినిమాను పవన్ చాలా ఇష్టంగా ప్రారంభించారు. కానీ పలు కారణాల వల్ల క్యాన్సిల్ అయిపోయింది' అని క్లారిటీ ఇచ్చారు రత్నం.

# అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు



## విడుదల ప్లాన్ జూలైకి వాయిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?

## జూన్ 5న కమలహాసన్

# థగ్‌లైఫ్ విడుదల

**- ఆగస్ట్‌లో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం**

కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ఢ జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక..ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ÷-లాట్‌ఫార్మ్ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.






# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

**• కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల**

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.



# అవకాశాలు రాకుండా తొక్కేశారు

**• దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు**

ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝాన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ ఝాన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా

# హరిహర వీరమల్లు నుంచి మరో పాట




**• అసుర హననం అంటూ.. పవర్‌ఫుల్ సాంగ్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కోక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861